(2 వ పేజి తరువాయి)

నా చెప్పవచ్చు. ఈవిధమైన కారణాలే పెట్టుబడిని పెంచుతున్నయిగాని, ప్రొడ్యూసరు అజాగ్రత్తవల్ల కాదు.

లక్షకుతక్కువలో

యంచిచిత్రం వస్తుందా?

"జరిగిన సంవత్సరం అడ్డైస్టూడియోల్లో తీసిన 15 చిత్రాలలోనూ ఒకటిగూడా లక్షకు తగ్గనప్పటికీ లక్షకు తక్కువలో చిత్రంతీయడం అసంభవమనిష్టిరుజువుకాదు. మల్లీపెల్లి, సుమంగళిచిత్రాలు లక్షకుతక్కువలో అయిపోట్లు తెలుస్తుంది. అని కుటుంబరావుగారు వ్రాస్తారు. కావలిస్తే ఆరా తియ్యవచ్చు నన్నారు.

దయచేసి శ్రీకుటుంబరావుగారు "మల్లీపెల్లి" డైరక్షనుకు, హీరోయాక్టింగ్‌కు కూడా కలిపి ఎంతఅయిందో,

"సుమంగళి" చిత్రానికి ఎంతఅయిందో ఆడిటర్‌రిపోర్టును ప్రచురింపజేస్తే లక్షరూపాయల్లో ఫిలిం తీసేవారికెంతయినా మేలుజేసినవారవుతారు. ఈపనికి వారు పూనుకుంటే తెలుగు ఫిలిం పరిశ్రమకు మహోపకారం గూడా జరుగుతుంది.

అదిగాక, జరిగిన సంవత్సరం తీసిన 15 చిత్రాలు లక్షఅయినవని కుటుంబరావుగారే ఒప్పుకుంటున్నారు. అయితే, ఒక ప్రొడ్యూసరు రుబారాఖర్చు చెయ్యవచ్చు. ఇంకొక ప్రొడ్యూసరు తెలియక ఖర్చు చెయ్యవచ్చు. మరొకరు విలాసాలకు అనవసరంగా డబ్బు వెచ్చించవచ్చు. కాని, 15 మంది ప్రొడ్యూసర్లు వృథావ్యయం చేసిన వారేనని కుటుంబరావుగారు చెప్పగలరా? తగ్గడానికి వీలు గాని పరిస్థితులవల్లనే వారందరూ లక్షకుపై ఖర్చుపెట్టవలసి వచ్చిందని కుటుంబరావుగారు తెలుపకుందురుగాక.

ట్రెయిలర్లు

నేను యిచ్చిన ట్రెయిలర్ల అంచనా ఆధారం చేసుకుని 100 అడుగుల ట్రెయిలర్ 5 వేల రూపాయాలయితే మొత్తంపిక్చరు 1 లక్ష 80 వేలవుతుందంటూ కుటుంబరావుగారు వ్రాశారు.

పిక్చరుకు ట్రెయిలరుకు ఏవిధమైన సంబంధమూలేదు. ట్రెయిలర్ చేసేవిధానంవేరు. దాని రేట్లువేరు.

కనీసం 500 ల అడుగుల ట్రెయిలర్లు 12 తయారుకావడానికి ఎంతవుతుందో చూడండి.

ఈ అంచనా మంచిట్రెయిలర్లకేగాని, చెత్తగా తయారుచేసి చూపేవాటికికాదు.

డూప్ నెగటీవ్	3000 వీలకు	450-0-0
,, సౌండ్	,,	138 4-0
,, పాజిటీవ్	,,	125-0-0
టైటిల్సుకు	,,	300-0-0
జైప్సు	,,	300-0-0
మ్యూజిక్	,,	300-0-0
స్టూడియోఅద్దె	,,	300-0-0
డెవలపింగ్ 12 కాపీలకు	,,	250-0-0
రాఫిలిం 12 కాపీలకు	,,	850-0-0
ఎడిటర్‌కు	,,	500-0-0
		3018-4-0

సాధారణంగా మనవారు తయారుచేసే ట్రెయిలర్లు 500 లలో ఉండవు. బాదాపు 800 లేక 1000 అడుగులవరకుగూడా తయారుచేస్తారు. చేశారుగూడా. ఆలెక్కప్రకారమే నేను 5 వేల అంచనావేశాను.

మనవి

నేను శ్రీకుటుంబరావుగారిని కోరేదేమంటే యిట్టి విమర్శకు పూనుకున్నప్పుడు పరిశ్రమలోని సాధక బాధకాలను, మంచి చెడ్డలను, నష్టకష్టాలను, స్వయముగా అనుభవించి తెలుసు ఫిలిం పరిశ్రమాభ్యుదయానికి ఉపకరించే వ్రాతలను వాస్తే పరిశ్రమకు సంతోషం. మేలుజేసిన వారవుతారు. కాని ఆనుభవం గడించకుండానే ఊహాప్రపంచంలో తిరుగాడుతూ, గాలివార్తలను నమ్మి ఆధారంలేని వ్రాతలనువ్రాసి పరిశ్రమను బాసుచేయ సంకల్పిస్తే అదిబాసుగాకపోగా ఓగవుతుందని మనవి:—

(2 వ. పేజిలో 6 కాలం తరువాయి)

అవకాశాలుంటై. అపరిమితమైన లాభాలకు నాశనగడ్డి కరవవసరంలేదు— Experiments చెయ్యవచ్చును. 8 నేల అడుగుల్లోనే చిత్రంయుగిస్తే ఏమవుతుందో, ఆవరుగు లేకుండా చిత్రం తీస్తే ఏం జరుగుతుందో, అచ్చం Outdoor పిక్చరెట్లాఉంటుందో, సంగీతం ఒక్కపిచరన్నాలేకుండా చేస్తే ఏమవుతుందో, ఎంతతక్కువలో చిత్రంతియ్యటానికి సాధ్యమవుతుందో, ఎంతత్వరలో తియ్యటానికి సాధ్యమవుతుందో, తీస్తే అది ఎట్లావుంటుందో ఇటువంటి పరిశోధనలన్నీ చెయ్యవచ్చును. ఎవరి క్షేమము వారు చూసుకోకపోవటం కాకుండా ఉమ్మడి క్షేమంటూ ఏర్పడుతుంది. (క. వి.)

గెయిటీ:—

"నంద ప్రేమ" అను రమిళభాషా చిత్రం రేపటినుండి ప్రదర్శింపబడును.

* * *

మాస్ట్రెంట్రల్:—

"మాణిక్య వాచకర్" అను రమిళభాషా చిత్రం రేపటినుండి ప్రదర్శింపబడును.

* * *

రంగా టాకీస్:—

ఎం. కె. త్యాగరాజభాగవతర్ నటించిన "అంధ్రకాపతి" అను అరవభాషా చిత్రం ప్రదర్శింపబడుచున్నది.

(8 వ పేజి తరువాయి)

పులో ఇతర దేశములకు ఏమి ఉపద్రవము జరుగనున్నదో ఎవరికీ తెలియదు.

కన్సర్వేటీవు పక్షమునకు చెందిన బూత్బీగారు సవరణను బలపరచిరి.

లాయడ్‌జార్జిగారిపై నిందలు

అడ్జర్నమెంటు ప్రతిపాదనమీద అనేక విషయాలు చర్చకు వచ్చినవి. అందులో కన్సర్వేటీవు పక్షసభ్యుడైన జెవర్లీ బాక్స్టనుగారు మాట్లాడుతూ, లాయడ్‌జార్జిగారిని ప్రభుత్వానికి మరింత సహాయకారిగా ఉండవలసినది, అంత అద్భుతమైన పోకిరిగా ఉండవద్దు అని మనవి చేసుకొన్నాడు. గత కొన్ని సంవత్సరముల చిక్కు పరిస్థితిలో లాయడ్ జార్జిగారు చేసిన పనికి ఆయనను బాక్స్టనుగారు నిందించాడు. లాయడ్ జార్జిగారు పత్రికలకు వ్రాయుచుండిన దానినిగురించి ప్రస్తావిస్తూ, ప్రతి విషమ సమయములోను ఆపిచ్చివాడైన హిట్లరుకు లాయడ్‌జార్జిగారు ప్రోత్సాహ మిచ్చుచుండిరని అతడనెను. ఈ ప్రభుత్వాన్ని కొంచె పరచడానికి విదేశ పత్రికలను వినియోగించడానికి లాయడ్ జార్జిగారు చాలా పెద్దవాడు అంటూ, ఈవయస్సులోనైనా కొంచెమార్పుచెందడానికి ప్రయత్నించవలసినదని లాయడ్ జార్జిగారిని బాక్స్టనుగారుకోరిరి.

లాయడ్‌జార్జి గారి జవాబు

జవాబిస్తూ జర్నలిజంను తాము వృత్తిగా చేసుకొనుటను లాయడ్ జార్జిగారు సమర్థించారు. బాక్స్టనుగారుచేసిన తక్కిన విమర్శలకు ప్రతిగా, జర్మనీలోని ప్రజాస్వామిక ప్రభుత్వములకు మనమిచ్చిన వాగ్దానములను, మనము నిర్వహించనందున హిట్లరు అధికారమునకు వచ్చెనని లాయడ్ జార్జిగారనిరి.

కన్సర్వేటీవు సభ్యుడైన లాస్టనుగారు సవరణను ఆక్షేపిస్తూ, ప్రభుత్వములో పూర్తిగా మార్పు ఉండవలెనని అన్ని పక్షముల సభ్యులు, పైవారుకూడా అంగీకరిస్తున్నారు. అందువల్ల, వివిధ వర్గములనాయకులు దినదినము సంప్రదించడానికి పడి, పన్నెండు రోజులు విరామ ముంచడం మంచిదని చెప్పెను. లిబరల్ సభ్యుడు మాండర్ గారును, బ్రిగేడియర్ జెనరల్ స్పియర్స్ (కన్సర్వేటీవు) గారును ఎక్కువకాలం వాయిదా ఉండగూడదన్నారు.

కాని, అవసరమైతే మే 21 లోపలనే సభ సమావేశ పరుపబడునన్న ప్రధానిగారి హామీని ప్రభుత్వ ప్రధానవిప్పు తిరిగి ఇచ్చిన మీదట, క్లెమెంటు డేవీస్ గారు తమ సవరణను ఉపసంహరించుకొన్నారు. ప్రభుత్వంవారి వాయిదా తీర్మానము అంగీకరింపబడినది.

మద్రాసు మాజీగవర్నరు

కామన్సు సభ్యుడగుట

1934 నుండి 1939 వరకు 1940 మార్చివరకు కూడా మద్రాసు గవర్నరుగా నుండిన ఎర్స్కిన్ను ప్రభువుగారు తిరిగి కన్సర్వేటీవు పక్షమున పార్లమెంటుసభ్యుడయినారు. బ్రైటనులోఉపఎన్నిక యందు పోటీలేకుండ వారిని ఎన్నుకొనిరి

మొన్నటిచర్చపై వోటు వివరణ

లండను, మే 9:—

ఇవాళఉదయం ప్రకటింపబడిన డివిజను పట్టికబట్టి, నిన్నమాత్రి 41 మంది ప్రభుత్వ పక్షమువారు ప్రతిపక్షములో కలిసి వోటుచేసిరని తెలియుచున్నది. ఇంతకు పూర్వంతెలిసినవారుగాక స్పియర్సు సేనాని, లింటర్టను ప్రభువుగార్లును యూనమంత్రిగారి పార్లమెంటరీ కార్యదర్శి జెన్నింగుగారి పార్లమెంటరిప్రైవేటు సెక్రటరీ పదవినుండిరాజీనామాయిచ్చిన బుచ్చర్ గారును అందులో నున్నారు.

నిన్నరాత్రి ప్రభుత్వమునకు వ్యతిరేకముగా వోటుచేసిన ప్రభుత్వపక్షమువారు 30 మంది ఇవాళ సాయంత్రం కామన్సుసభలో సమావేశమైరి. వచ్చే ప్రభుత్వం నిజమైన జాతీయప్రభుత్వముగానుండాలని వారు ఏకగ్రీవముగా నిర్ణయించిరి.

విదేశ పత్రికా వ్యాఖ్యలు

(రూటరు)

రోము, మే 9—

ఇటలీలో సామ్రాజ్య దివసము జరుగుటవలన విదేశవార్తలు పత్రికలలో వెనక పేజీలకు వెళ్లిపోయినవి. అయినా, రోములోని రెండు ఉదయకాలపత్రికలునూ, కామన్స్ చర్యకు అనేక కాలముల నిచ్చినవి. వోటు "చాంబర్లేనుగారికి నైతిక పరాజయము" అని వర్ణించబడినది.

స్వీడెను అభిప్రాయము

స్టాక్‌హోం, మే 9:—

ఇక్కడి పత్రికలు కామన్సు చర్చకు చాలా స్థలము నిచ్చినవి. చాంబర్లేనుగారు ఆ తుఫాను తర్వాత నిలవజాలరని సామాన్యాభిప్రాయము.

ఫ్రెంచి పత్రికలలో వ్యాఖ్యలేదు

పారిసు, మే 9:—

ముందు పేజీలలో పెద్ద శీర్షికలతో కామన్సు చర్చ ఫలితము తెలుపబడినా చాంబర్లేను ప్రభుత్వముపై దెబ్బలు వ్యాఖ్యలేకుండ ప్రకటింపబడినవి.

బ్రిటనులో జర్మను ఖైదీల సంఖ్య

లండను, మే 9:—

బ్రిటనులోనున్న యూ-బోటు ఖైదీలపట్టిక మరొకటి 41 పేజ్లు గలది యుద్ధకార్యాలయముచే ప్రకటింపబడినది. ఇప్పుడు బ్రిటనులో మొత్తము 268 మంది యూ-బోటు ఖైదీలున్నారు. వారిలో 30 మంది అధికారులు, 234 మంది సామాన్యబృందము. వీరుగాక 20 మంది జర్మను విమానదళ ఉద్యోగులు, 44 మంది సామాన్యబృందము యుద్ధఖైదీలుగా బ్రిటనులోనున్నారు.

మస్సులోని బెదరింపు

"సమయంవస్తుంది—
అపుడు నావాక్కుల వినెదరు"

ఇటలీలో ఆర్భాటములు

రోము, మే 9:—

నేడు 60 వేలమంది ఇటాలియనులు మసులోనీ మందిరముబయట పలాజోవద్ద సమావేశమైరి. అంతకుపూర్వమే మస్సులోనీ ఇటాలియను పటాలములను పర్యాలోకించెను. కొందరు సోల్జరులకు పతకముల నిచ్చెను. మసులోనీ తన చేతిని పైకెత్తి జనులను నిశ్శబ్దంగా ఉండుడని కోరెను. వెంటనే జనసమూహం నిశ్శబ్దముగా నుండెను. అప్పుడు మస్సులోనీ యిట్లు చెప్పెను.—

నా ఉపన్యాసములను వినుట మీకు బాగా అలవాటు అయియున్నది. నా మౌనముకూడా మీకు అలవాటు కావలెను. నేను కార్యవాదిని వాచాలుడనుగాను. సమయం వస్తుంది. అపుడు నావాక్కుల మీరు వినగలరు. 9-5-36 తేదీ ఇటలీ దేశ చరిత్రలో చాలా ముఖ్యమైనది. ఆనాడు ఇటలీకి గొప్పవిజయము కలిగెను.

మసులోనీ తన యుపన్యాసం ముగించినతోడనే, జనులలో కొందరు "ట్యూనిస్" "ఇటలీకి ట్యూనిస్ కావలెను" అని కేకలు వేయసాగిరి. 150 మంది విద్యార్థులు కొరోస్సీమీదుగా పెద్ద ఊరేగింపుగా బయలుదేరి 'ఇంగ్లండు అంటే మాకు గిట్టదు' అని కేకలు వేయసాగిరి.

'ఇటాలియను సైన్యము యొక్క సామర్థ్యముచే ఇటలీ నమ్ముకొనియున్నది.' అని నేను ఇటలీ పత్రికలు వ్రాసెను. రోమకసామ్రాజ్యము యొక్క అంశమే నేటి ఫాసిస్టు ప్రభుత్వంలో కలదని పత్రికలలో వ్యాసములు వ్రాయబడెను.

అఖండ మగు రెండవ వారము

బ్రాడ్వే టాకీసులో

కాంచనమాల, గగ్గయ్య

నటించిన

కుబేరావారి

మహిరావణ

"MAHIRAVANA"

(తెలుగు)

1940 సం॥ మే 11-వ తేదీ శనివారము నుండి

రోజూ 3 ఆటలు

ఇటలీ రాయబారితో
హిట్లరు 1 గం॥ సంభాషణ

రిబ్బెంట్రాపుగారు సందర్శనము

లండను, మే 9:—

జర్మనీలో ఇటలీ రాయబారిగా నుండిన అట్టోలికోగారు ఆపదవినుండి విరమించుచున్నారు.

నేడు హిట్లరు అట్టోలికోగారితో ఒక గంట సంభాషించిరి. అటుపిమ్మట జర్మను విదేశాంగమంత్రి యగు రిబ్బెంట్రాపుగారు అట్టోలికోగారికి విందొసంగిరి. ఆ విందుకు జర్మను అధికారులు చాలమంది విచ్చేసిరి.

(రూటరు)

ది, బి. ఎస్. ఇ. రంగనాథన్

ఇండియా మంత్రిని దర్శించుట

లండను, మే 9:—

ఇండియా మంత్రి సభలో శ్రామికతారతీయ సభ్యుడుగా ది. బి. ఎస్. ఇ. రంగనాథన్‌గారు నిన్న ఈ దేశము వచ్చెను. ఉదయము జెట్లెండు ప్రభువు ఆయనకు దర్శనమిచ్చెను. (రూటర్)

ఖమ్మం మెట్టు చందాదారుల కొక మనవి

మా ఆంధ్రదైనికపత్రిక సచిత్రవారపత్రిక మరి భారతి మాసపత్రికలను వారి స్వంతబాధ్యతపై పైస్థలమున విక్రయించుటకు శ్రీయుత బాలాజీ గోవిందనారాయణ గారి (న్యూస్ ఏజంటు)ని 15-5-1940 తేదిమొదలు మానూస్ వెండరుగ నియమించినారమని తెలియగోరెదము.

మే నే జ రు.

మే 11 శనివారం

శు-చతు॥ సా 5-1 అర్ధ్రా రా 12-52 వర్జ్యం ప 9-17 మొ 10-58 కు.

మే 12 ఆదివారం

శు-పం॥ ప 8-56 పున రా 12-22 వర్జ్యం ప 12-37 మొ 2-11 కు పంచమితిథి శ్రీ శంకర జయంతి.

ఆంధ్రపత్రిక

1940-వ సం॥ మే నెల 10-వ తేది శుక్రవారము

బ్రిటిషు పట్టుదల

నిన్న కామన్సుసభలో హార్వేగారు, సోరెన్సెనుగారు అడిగిన ప్రశ్నలకు భారత సహాయమంత్రి యిచ్చిన ప్రత్యుత్తరముల జూడగా బ్రిటను భారత రాజ్యాంగ ప్రతిష్టంభమును తొలగించవలెననే ఆతురము నేమాత్రమును గనపరచుటలేదని స్పష్టమగుచున్నది. భారతదేశములోని వివిధపక్ష నాయకుల సమావేశమును లేదా బ్రిటిషు ప్రముఖుల యొక్కయు, భారత నాయకులయొక్కయు సమావేశమును జరుపు బాధ్యతను జెల్లెండు ప్రభువు వహించి సంధానము చేయరాదా యని సోరెన్సెనుగా రడుగగా 'వైస్రాయి స్వయముగానే యిదివరకు కొన్ని మాసముల నుండి యెన్ని ప్రయత్నముల జేసినను ఫలితము శూన్యముగ నుండెను. ఆయనకు దగిన సమాధానము రాకపోయెను" అని ఆయన చెప్పెను. అయితే యిప్పటికిని భారతదేశమున వివిధపక్షముల వారికిని అంగీకారముగ నున్న యెడల వైస్రాయి అట్టి సమావేశము నేర్పరుపవచ్చు ననిరి.

తుదకు భారత సహాయమంత్రి నిందను బాధ్యతనంతను భారతీయుల మీదనే భారత నాయకులమీదనే వేసెను. వైస్రాయిగాని బ్రిటిషు ప్రభుత్వముగాని యిదివరకు సంచరించిన విధమునందు లోపమేమియును లేనటుల లోకము నమ్మవలెనని వారి యుద్దేశమై యుండవచ్చును. కాని నిజముగా స్వాతంత్ర్య మనగనేమో ప్రజాస్వామ్య మనగనేమో గ్రహించిన యే దేశమైనను భారత జాతీయ వాంఛితమును సఫలము జేయుటలో బ్రిటను ప్రవర్తించిన విధమును, కాంగ్రెసు కోరికను పోల్చిన యెడల యే విధమునైనను బ్రిటను భారత దేశముపై తన అధికారమును వీడకుండ వలెనను పట్టుదలతో నుండె నని చెప్పితీరును. అట్టి నిందను తప్పించుకొనుటకు, బ్రిటనుస్వయముగానే ఇదివరలో నెన్ని ప్రయత్నములు విఫలము లైనను, మరల మరల ప్రయత్నించ వలసియుండును. ఒకటి రెండు సంవత్సరముపాటు గవర్నరులపాలనమును భద్రము చేసి తిమిగదా యని యూరకుండరాదు.

నేను గాంధిమహాత్ముడు 'టైమ్సు ఆఫ్ ఇండియా' విలేఖరితో సంభాషించుచు ఆయన భారతసమస్యా పరిష్కారమునకు సంసిద్ధుడుగ నున్నటుల స్పష్టము జేసెను. కాన్స్టిట్యుయెంటు అసెంబ్లీకి, వయోజన నియోజకాధికారమునకు ప్రత్యామ్నాయాంగీకారమార్గము లేవైన నున్నయెడల వాని ప్రకారమే నడుచుకొనుటకు సిద్ధముగ నున్నటుల జెప్పెను. అయితే భారత దేశమునకును బ్రిటనుకును ఏ యే అంశములందు భేదభావములు గలవో వానిని యీ ప్రాథమిక సమావేశమున స్థిరపరచుకొని భారత రాజ్యాంగ నిర్మాణమునందు భారతీయులే పాల్గొనవలెనని వారు కోరుచున్నారు. భారత రక్షణము విషయమునను వాణిజ్యమువిషయమునను ఉభయ దేశములును సమాధానము జేసుకొనుటకు వారి కభ్యంతరము లేదు. అనగా భారతదేశ స్వయంనిర్ణయ సూత్రము నంగీకరించి భారతదేశము తనకు దానే యే విధమైన ప్రభుత్వము గావలెనో నిర్ణయించుకొను నధికారమును గల్గియుండు నని వైస్రాయి ప్రకటించునపుడే యిప్పుడనుకొనెడి నాయకుల సమావేశము సాధ్యము గాగలదు. అప్పుడే అట్టి సమావేశము సర్వాంగీకారనియోజక పద్ధతి నెన్నుకొనబడిన నాయకులతో గూడినదై కాన్స్టిట్యుయెంటు అసెంబ్లీ నెటుల సమావేశపరుపవచ్చునో, అందు వచ్చెడి సమస్యల నెటుల పరిష్కరింపవచ్చునో ఒక నిర్ణయమునకు రావచ్చునని మహాత్ముడు స్పష్టముగ దెల్పుచున్నాడు. కాని అందుకు దగిన వాతావరణము నేడు గాన్పించుట లేదనియు వారనుకొనుచున్నారు. నిన్న కామన్సులోని ప్రత్యుత్తరములును మహాత్ముని అనుమానములను బలపరచుచున్నవి. బ్రిటను యింతవరకును భారత స్వయంనిర్ణయాధికారము నంగీకరించు ధోరణిలో లేదని స్పష్టమగుచున్నది. ఈ విధముగ నెంతకాలము జరుగునో తెలియదు.

అయితే యిపుడు గాంధిమహాత్ముడు భారతీయ గౌరవమునకు భంగము లేకుండ బ్రిటనుతో ఒడంబడిక జేసుకొన నిష్టముతో నున్నటుల జెప్పినపుడు బ్రిటను యిట్టి అవకాశమును జారవిడిచి భారతీయాశయములను సఫలము జేయకుండ సత్యాగ్రహాది కార్యములకు నవకాశములగల్పించి దానిపై నిర్బంధవిధానమును అమలు జరిపినయెడల నింద యంతయును బ్రిటనుమీదనే యుండగలదు. అటులగాక, యిపుడే సమాధాన పద్ధతుల నవలంబించినయెడల ఉభయులకును గౌరవముగ నుండగలదు. కాని బ్రిటను అటుల చేయునా?

యుద్ధ విస్తరణము

హాలండు, బెల్జియం లక్సెంబర్గు రాష్ట్రములపై జర్మను సైన్యములు ఆకస్మికముగ దాడి వెడలెనని వార్తలు దెలుపుచున్నవి. ఈ దేశములు యుద్ధ బాధలనుండి వైదొలగియుండుటకెంతయో ప్రయత్నించినవి. జర్మనీ కే విధమగు ఆగ్రహకారణమును గల్పింపకుండ అతి జాగ్రత్తగ వ్యవహరించుచున్నవి. అవి జర్మనీ కొనర్చిన యెగ్గేమియో తెలియదు. ఏ మైనలోటు పాటు జరిగినను దానిని సవరించుకొనుటకు అవకాశ మొసగుట లేదు. హెచ్చరిక లేదు. అంత్యసందేశము లంపుటలేదు. యుద్ధము ప్రకటించుటలేదు. ఆకస్మికముగ, యాదమరుపుగనుండు సమయమును కనిపెట్టి పైబడుటయే హిట్లరు పద్ధతి. ఆ బందిపోటు పద్ధతిని హిట్లరింతవరకు నితర తటస్థ దేశములయెడలనవలంబించెను. ఇపుడు లక్సెంబర్గు, బెల్జియం, హాలండు రాష్ట్రములపైగూడ నాపద్ధతులనే వినియోగించెను.

మిత్రమండలి సైన్యములు బెల్జియం హాలండు లక్సెంబర్గుల నాక్రమించి జర్మనీపై దాడి వెడలనున్నవనియు, అందుచే వానిని కాపాడి వాని తాటస్థ్యమును రక్షించుటకుగాను జర్మను సేన లాదేశముల నాక్రమించుచున్నవనియు జర్మను అధికారులు ప్రకటించిరి. ఇట్టిప్రకటనలను విశ్వసించువారిలేకను ప్రపంచమున గలరని జర్మనులు భావించుటశోచనీయము. మిత్రమండలికట్టి యుద్దేశమున్నను, దానిని నిరోధించి తమ స్వాతంత్ర్యమును కాపాడుకొనుటకు బెల్జియం హాలండులకు శక్తిగలదు. శక్తి లేనిచో వారే జర్మను సహాయము నపేక్షించెదరు. తమ యూరోపణ నిజమగుచో, అంతవరకు జర్మనీ యెందుకు వేచియుండకపోయెను. కాని ఇట్టి ఆకస్మిక దండయాత్రవలన, డెన్మార్కు-నార్వేలను వలెనే హాలెండు బెల్జియముల గూడ సులభముగ నాక్రమింపగలమని జర్మనులు భావించుట చాల పొరబాటు. బెల్జియం హాలండులు స్వశక్తితో నిట్టి దండయాత్రను నిరోధించుటకు చాలరోజులుగ సంసిద్ధముగ నున్నవి. జర్మనుఆక్రమణవలన నాదేశములిపుడు మిత్రమండలి సహాయమును గూడ గోరుట కవకాశము గల్గెను. ఇతర దేశములవలెగాక హాలండు బెల్జియములకు ఆంగ్లపరాసు దేశములు చాలదగ్గరగనున్నవి. అన్ని విధములగు సైనికసహాయములను త్వరితముగ నంపగలరు. అందుచే జర్మను విద్రోహము లీసారి ఫలవంతములు గాజాలవు.

వ్యాఖ్యలు — విమర్శలు

చాంబర్లేను గారు బ్రిటిషు ప్రధాన మంత్రిపదవికి రాజీనామా నిచ్చే విషయం ఇంచుమించు రూఢియైనట్లే వార్తలు తెలుపుచున్నవి. ఇక ప్రధాని మంత్రిపదవికి ఎవరువస్తారు అనే విషయము అందరును చర్చిస్తున్నారు. ఈసందర్భంలో, ముఖ్యంగా మూడు పేర్లను చాలమంది సూచిస్తున్నారు. వారిలో 1. హాలీఫాక్సు ప్రభువు 2 చర్చిల్ 3. లాయడు జార్జి. వీరిలో లాయడుజార్జి గడచిన ఐరోపామహాసంగ్రామమును జయప్రదంగా నిర్వహించిన అనుభవజ్ఞుడు, ప్రతిభాశాలి. అయితే వీరికిపుడు 80 వత్సరముల వయస్సు దాటినది. 25 ఏండ్ల క్రిందటి ఉత్సాహము ప్రతిభా వున్నాఅప్పటిశరీరపాటవం, నేటిసంగ్రామభారం నిర్వహించడాని కవసరమగుఆరోగ్యం వుందని చెప్పటానికి వీలులేదు. అంతేగాక, అప్పటి పార్లమెంటులో లాయడుజార్జిగారికి స్వపక్షమగు లిబరలుపార్టీకి మంచి బలం వుంది. ఆ ప్పటి వివిధపక్షముల సంయుక్త మంత్రివర్గములో వీరి లిబరలుపార్టీకి చాలా ప్రాధాన్యంకూడా వున్నది. ఇపుడట్టిది లేదు. లిబరలు పక్షసభ్యుల సంఖ్య నేటి పార్లమెంటులో అత్యల్పం. అందులోనూ, లాయడుజార్జిగారి నాయకత్వం అంగీకరించేవారు మరీకొద్దీ. కామన్సుసభలో అత్యధిక సంఖ్యాకబలంగల కన్సర్వేటీవుపక్షంవారు, ఇట్టి స్థితిలో లాయడుజార్జిగారిని ప్రధాన మంత్రిపదవిలో కూర్చొనబెట్టడానికి ఎంతవరకంగీకరించెదరో ప్రస్తుతం దురూహ్యం.

* * *

చర్చిల్లుగారయితే కన్సర్వేటీవు పక్షమువాడే. అందులోనూ గడ్డకట్టిన కన్సర్వేటీవు. ప్రతిభాశాలి, ఉత్సాహశక్తిపరుడు, గత మహాసంగ్రామంలో మంచి అనుభవపరుడుగూడాను. అయితే ప్రధానమంత్రిపదవిలో వుండే వారికవసరమగు శాంతము, ఓపిక, సహనము, అందరను కలిపికట్టుకొని వచ్చే స్వభావము తక్కువ. అందుచే కన్సర్వేటీవు పక్షములోవారైనా, ఎంతమంది చర్చిల్లుగారిని ప్రధానమంత్రి పదవికి నియమించుటకు అంగీకరించెదరనే విషయం సందేహాస్పదం.

* * *

హాలీఫాక్సుప్రభువు అంటే, ఇదివర కీదేశములో రాజప్రతినిధిగనుండివెళ్లిన ఇర్విను ప్రభువు. ప్రధాన మంత్రిపదవి నధిష్ఠించడానికి అవసరమగు లక్షణములన్నీ వీరిలోవున్నాయి. చాంబర్లేనుగారి ముఖ్యమిత్రులలో వీరొకరు. అందుచే చాంబర్లేను గారి అనుచరులకు గూడ హాలీఫాక్సుప్రభువు ప్రధానమంత్రిత్వం ఇష్టంగానే వుంటుంది. అయితే వీరు ప్రభువుల సభలో వుంటారు. కామన్సు సభలో వుండరు. ప్రధానమంత్రి కామన్సు సభలోనే వుండాలని ఇటీవల కొంతకాలంగా నొక సంప్రదాయాన్ని అనుసరిస్తున్నారు. అందుచేతనే కర్జను ప్రభువుకు మొదట ప్రధాని మంత్రిత్వం తప్పిందని అనుకున్నారు. అయితే ప్రస్తుత అసాధారణ పరిస్థితులలో సంప్రదాయాన్ని దూరముగ నుంచుట అవసరమని తోచే కామన్సు సభవారు హాలీఫాక్సు ప్రధానిత్వానికి అంగీకరింపవచ్చు.

ధరల సలహా కమిటీలు

మదరాసు, మే 9:—

చెన్నపురియందును జిల్లాలలోను పనిజేయుచున్న ధరలసలహాకమిటీలనుండి యిటీవల వచ్చిన నివేదికలబట్టి కమిటీలు నిర్ణయించిన జెలలకును, మార్కెటులోనుండిన ధరలకును ఎక్కువతేడా యుండలేదు. ఎక్కడైనను ఎక్కువభేదము కనబడినయెడల జిల్లాకలెక్టరులుకనుచర్య గైకొనిరి.

భారత రాజకీయ నాయకులసభ

ప్రభుత్వాధికారులు సమావేశపరుపరు

పార్లమెంటు సభలో ఇండియా విషయమై ప్రశ్నోత్తరములు

లండను, మే 9:—

భారత దేశమునందలి రాజకీయ స్థితిగతుల విషయమై మరియొక ప్రకటన చేయ వీలగునా యని కామన్సు మహాసభలో హార్వేగారడుగగా, నిట్టి ప్రశ్నకు గత గురువారమునాడు తాను చెప్పిన దానికంటె నేమియు నెక్కువ చెప్ప జాలనందుకు ఇండియా సహాయమంత్రి సర్ హ్యూనీలుగారు చింతించిరి.

ఇటీవల పార్లమెంటులో జరిగిన చర్చయందు సూచింపబడినట్టి ఒడంబడిక వీలగునేమో కనుగొనుటకుగాను రాజప్రతినిధికిని గాంధిమహాత్మునకును సమావేశ మేర్పరుపబడెనాయని హార్వే గారడిగిరి.

భారతదేశమునందలి వివిధపార్టీలవారికిని యిష్టమైనచో నిట్టిసభను సమావేశపరుప రాజప్రతినిధి తాను చేయగలిగినదంతయు చేయ సిద్ధముగానుండునని గతవారము తాను చెప్పియుండెననియు, తాను చెప్పినదానిని రాజప్రతినిధి గమనించి తదనుసారముగా ప్రవర్తించు నని తాను నమ్మకముగా చెప్పగలడనియు సర్ హ్యూనీలుగారు చెప్పిరి.

జెల్లెండు ప్రభువు పూనుకొన్నగాని అట్టి సభ సమావేశము కాజాలదు గనుక ముందు ప్రభువుగారే అట్టి సభను సమావేశపరుప బూనుకొనెదరా యని సారెన్సన్‌గా రడిగిరి.

ఈ విషయము బాగుగా గ్రహింపబడియే యున్నదని సర్ హ్యూనీలుగారు తలచిరి. ఇటీవల యిందుకై రాజప్రతినిధి అనేకసార్లు పూనుకొనెనుగాని ఫలితమేమియు కలుగలేదనియు, భారతరాజకీయనాయకులు సుముఖులుగా లేకపోయిరనియు ఆయన చెప్పెను.

ఇండియా ఆక్టు సవరణ

మామూలు పద్ధతిప్రకారము 1935 సం॥ ఇండియా ఆక్టు సవరణ ఆర్డరుపై చర్చ ప్రారంభమయ్యెను. ఆర్డరును ఆమోదించుచు నిటీవల ప్రభువులసభవారు గావించిన తీర్మానమువంటి తీర్మానమును సభవారు గావించిరి. (రూటర్)

* * * * * * *

టైమ్సు ఆఫ్ ఇండియా ప్రతినిధితో మహాత్ముని సంభాషణ

గౌరవప్రదమగు ఒడంబడికకు సంసిద్ధమనుట

బొంబాయి, మే 10:—

'టైమ్సు ఆఫ్ ఇండియా' ప్రత్యేక విలేఖరితో మాటలాడుచు బ్రిటిష్ ప్రభుత్వమువారితో గౌరవప్రదమగు ఒడంబడిక కుదురుచో అట్టి ఒడంబడిక తనకు పరమసమ్మతి మనియు, తాను యెల్లప్పుడు సిద్ధముగా నున్నసంగతి రాజప్రతినిధికి తెలియుననియు గాంధిమహాత్ముడు చెప్పెను. "దేశరక్షణము, వాణిజ్యరక్షణములు అను విషయములపై బ్రిటెనుతో రాజీచేసికొనుట నాకు యిష్టములేకపోలేదు. ఈ యేర్పాటులను, ఇతర విషయములలో చేసికొనబడు ఒడంబడికలను ప్రజాప్రతినిధిపరిషత్తు నిర్ణయమునకు పంపుటకు నేను సిద్ధముగా నుందును." అని మహాత్ముడు చెప్పెను.

ప్రజాప్రతినిధిపరిషత్తు నిర్ణయమై, తన యభిప్రాయము తెలుపుచు ఆయన యిట్లు చెప్పెను:-

"ఈ పద్ధతి అన్ని పద్ధతులకంటె మంచిదని స్వయముగా నేను నమ్ముచున్నాను. కాని ప్రజాభిప్రాయము తెలియుటకు యింతకంటె మంచి పద్ధతులున్నవని యెవ్వరైన తలచుచో వారు నాకు తెలుపవచ్చును. నేను వానిని విచారింది అవి మంచివని నమ్మినచో వాని నంగీకరింతును. ప్రజాప్రతినిధి పరిషత్తు యావన్మంది ప్రజలచే నెన్నుకొనబడవలెనని ఈనాడు నేను చెప్పయున్నాను. కాని ఈవిషయమునగూడ ప్రజా ప్రతినిధులు చేయు సూచనలను నేను విచారించి అవి బాగుగానున్నచో వానిని అంగీకరించెదను.

టైమ్సు విలేఖరి యిట్లడిగెను: "ఉత్తములగు భారతీయులయొక్కయు, ఆంగ్లేయులయొక్కయు సభను సమావేశపరుతునని రాజప్రతినిధి ప్రకటించుచో, సాధ్యమైనంత త్వరలో భారతదేశమున స్వపరిపాలన మేర్పరుచువిషయమై సదరు సభ విచారించునని ఆయన ప్రకటించుచో మీరాసూచన నంగీకరింతురా?

మహాత్ముడిట్లు ప్రత్యుత్తర మొసగెను:—

నిస్సందేహముగా నాది నాకు అంగీకారమగును. సభలో ఉత్తములగు ఆంగ్లేయులును, ఉత్తములగు భారతీయులును సమావేశమై తమ విభేదములను తొలగించుకొనుట అవసరము. కాని రాజ్యాంగవిధాన నిర్మాణ సమయమున భారతీయులుమాత్రమే పాల్గొనదగియున్నారు. భారతదేశ రాజ్యాంగవిధానమును నిర్మాణముచుకొను హక్కు ఒక్క భారతీయులకుమాత్రమే కలదని బ్రిటిషు ప్రభుత్వమువారంగీకరించి, అట్టిప్రకటనను చేయవలసినదని రాజప్రతినిధిని కోరుచో, ఈ ఉద్దేశ్యము మనస్సులో నుంచుకొని, ప్రజాప్రతినిధి పరిషత్తు నేర్పరుచు పద్ధతుల నాలోచించుటకు వారు ఉత్తములగు ఆంగ్లేయుల యొక్కయు, ప్రజాప్రతినిధులను, ఉత్తములను గల భారతీయుల యొక్కయు సభను సమావేశపరుచుచో నేను సూచనను అంగీకరింతును. కాని నేడు దానికి తగిన అవకాశ మున్నట్లు కనబడదు." బ్రిటిషు ప్రభుత్వమువారు సభను సమావేశపరిచి, సద్భావముతో ప్రవర్తించుచో తిరిగి కాంగ్రెసు మంత్రులు తమపనులలోనికి వెళ్లవలెనని మహాత్ముడు కోరునా యని విలేఖరి యడుగగా, హిందూ మహమ్మదీయ ఒడంబడిక జరుగువరకు మంత్రులు ఉద్యోగములకు వెళ్లరని ఆయన చెప్పెను. అంతవరకు తాను వేచియుండ వలెనని ఆయన చెప్పెను (అ. ప్రె.)

ఐస్‌ల్యాండును బ్రిటను ఆక్రమించుట

సైన్యములు నిన్ననే దింపబడెను

లండను, మే 10:—

బ్రిటిషు సైన్యములు, ఐస్‌ల్యాండులో దింపబడెనని బ్రిటిషు విదేశాంగ కార్యాలయమువారు ప్రకటించిరి.

జర్మనులు డెన్మార్కును ఆక్రమించుకొనియుండుటచే, వారే సమయమున సైనను అకస్మాత్తుగ అన్చటనుండివచ్చి ఐస్‌ల్యాండుపై బడి ఆక్రమించుకొన వచ్చును. ఆ యాపద్రమును తప్పించుటకుగాను బ్రిటిషు సైన్యములు ఐస్‌ల్యాండునందు దిగి ఆక్రమించినవి.

ఇంతవరకు ఐస్‌ల్యాండు డెన్మార్కునకు సామంతరాజ్యముగ నున్నది.

అయిస్లాండులో బ్రిటిషు సేనలు

లండను, మే 10:—

బ్రిటిషు ప్రభుత్వం యీక్రింది విషయమును ప్రకటించెను:—

జర్మనులు అకస్మాత్తుగా డెన్మార్కును ఆక్రమించినరీతిగానే అయిస్లాండునుకూడా ఆక్రమించగలరు గనుక, జర్మనులు అయిస్లాండును ఆక్రమించక పూర్వమే బ్రిటిషుసేనలు అయిస్లాండుకు పంపబడినవి. అయిస్లాండుకు కొలది జర్మనుసేన వెళ్లినప్పటికిని అయిస్లాండు ప్రభుత్వం జర్మనులను ఎదిరింపజాలదు.

ఖాక్సారులు రాజీకివచ్చు సూచనలు

ప్రభుత్వ దాక్షిణ్య ఫలితము

లాహోరు, మే 9:-

ఖాక్సారులు దాగికొని యున్న నీటిను ఉంచి మసీదువద్దను బంగారపు మసీదు వద్దను ఉంచిన పోలీసు కాపలాను, ప్రభుత్వంవారు తొలగించిరి. ఖాక్సారులు అక్రమ చర్యలుమానునట్లు తాము ప్రోత్సహింతుమని లాహోరు నగర పౌరప్రముఖులు 70 మంది ప్రధానిగారికి వాగ్దానము చేయుటవల్ల ఇట్లు జరుగుటకు వారొడబడిరి. ఈ మసీదుకు ముస్లిములు గుంపులుగుంపులుగా వచ్చుచున్నారు.

ఈ మసీదుల ప్రక్కలనున్న అంగడులు వాలు గనోజులనుండి మూతపడి యుండి నేడే తెరువబడెను. ప్రభుత్వం వారు పై మసీదునుండి పోలీసు కాపలా తొలగించినందుకు లాహోరులోని ముస్లిము పత్రికలు సంతసించుచున్నవి. ఇట్టి దాక్షిణ్య ఫలితంగా ఖాక్సారులును రాజీకి వచ్చు విషయమై యోచనలు సలుపుచున్నట్లు తెలియుచున్నది. ఉంచీ మసీదులు ఖాక్సారులు రహస్యముగా సభచేసి, శాసనోల్లంఘనము మానుటకును తమ నాయకులను అలామామ్రీకి గారిని విడుదల చేసి తమ సంస్థను అక్రమ సంస్థగా నిర్ణయించు ఉత్తర్వును రద్దు చేయ వలసినదని ప్రభుత్వంవారిని కోరుటకును తీర్మానించిరట.

భారత శాసనసభ్యులగు మౌలానా జఫరాలీ పంజాబు శాసనసభ్యులగు బీగంరక్షీదాలతీఫ్ బాజీగార్లును ఖాక్సారులతో మాట్లాడగా, ఇకనుండి హింసకు పూనుకొన మనియు, తమ నాయకులను అల్లామా మష్రకీగారు పలహాయిచ్చినచో ఊరేగింపులు జరుపుటకు గూడ మానుకొందు మనియు ఖాక్సారులు తెలియజేసిరి.

28 వ తేది అరెస్టు చేయబడిన 6 గురు ఖాక్సారులకు సాయుధులై ఊరేగింపుగా వీధుల వెంబడిపోయినందుకుగాను రెండు సంవత్సరముల కఠినశిక్షయు, అక్రమసంఘ సభ్యులైనందుకు 6 నెలల కఠిన శిక్షయు విధించిరి. రెండు శిక్షలు ఏకకాలమున అనుభవించవలసి యుండును.

నాయకు డనుమతించలేదా?

మార్చి 19 వ తేదీ ఖాక్సారుల ఊరేగింపు

కాల్పుల విచారణ సమయమున ప్రశ్న

లాహోరు, మే 9:—

ఖాక్సారులు 19 వ తేదీ ఊరేగింపు జరిపి పోలీసు కాల్పులకు గురియైన సంగతిని గురించి విచారణ జరుపుచున్న న్యాయమూర్తుల యెదుట ఖాక్సారుల వక్కీలగు సాజాయుద్దీనుగారు "అల్లామామష్రకీగారు ఆ ఊరేగింపుతో సంబంధము లేదని ప్రకటించిరి గదా. ఆ సంగతిని గురించి స్పష్టముగ ప్రత్యుత్తరముగోరుచు వారికి వ్రాయవలసినది. నిజముగా తాము ఊరేగింపునకనుమతించ లేదని వారుచెప్పుచో, ఖాక్సారుసంస్థకు ఆఊరేగింపుకు ఎట్టి సంబంధము లేదని నిర్ధారణచేయవచ్చును" అని చెప్పిరి. అడ్వొకేటుజనరలు మష్రకీగారిని సమాధానముకోరుటకు సమ్మతించెను. ఎట్టిప్రశ్నలకు సమాధానము కోరవలెనో తెలుపవలసినదని న్యాయమూర్తులు ఖాక్సారుల వక్కీలును అడ్వొకేటు జనరలును కోరిరి.

అఖిలభారతముస్లింలీగు లాహోరు సమావేశముయొక్క సన్మానసంఘ సహాయకార్యదర్శి హఫీజు మెహమ్మదీనుగారిట్లు చెప్పిరి:— "టిర్బీ పోలీసుస్టేషనువద్ద ఒకఖాక్సారును ఒక కానస్టేబులు కుక్కలులాగినట్లు రోడుమీదజరజరయీడ్చెను. ఇంకొక ఖాక్సారునకు ఇట్టి శాస్తియే జరిగెను. దుకాణములలో దాగియున్న ఖాక్సారులను బయటికి తీసి, నిర్దాక్షిణ్యముగా కొట్టిరి. గాయపడిన ఒక ఖాక్సారు దాహమునకు నీళ్లడుగగా ఒక కానిస్టేబులు ఒక నారింజపండు ఇచ్చెను. ఆపండుకు డబ్బిచ్చుటకు జేబులో చెయిపెట్టగా ఖాక్సారును ఆ కానిస్టేబులు తుపాకికొనతో మోదెను. అతనికి స్పృహతప్పెను. గాయపడిన ఇద్దరు ఖాక్సారులను మేడమీద నుండి క్రిందపడవేసి లాఠీలతో బాదిరి. ఈసంగతులు చెప్పుటకు నేను పోగా హెడ్ కానిస్టేబులు నన్ను తరిమివేసెను. పోలీసు సూపరింటెండెంటు మార్గనుగారు రివాల్వరు చూపి వెళ్లిపొమ్మని నన్ను కఠినముగా ఆజ్ఞాపించెను."

న్యాయమూర్తుల వాగ్దానమువల్ల క్రొత్త సాక్ష్యము

సాక్ష్యమిచ్చినందుకుగాను కేసుచేయబడదని న్యాయమూర్తు లభయమిచ్చుటవలన మరికొందరు సాక్ష్యమిచ్చుటకు ముందుకు వచ్చుచున్నారని ఖాక్సారు వకీలు తెలిపెను. వారు రేపు సాక్ష్యమిత్తురు. (అ. ప్రె.)

హెచ్. వి. కామత్ గారికి జామీను నిరాకరణం

బొంబాయి, మే 9:—

వెనుక ఐ.సి.ఎస్.కు చెందినవారను హెచ్.వి. కామత్ గారు దేశరక్షణ చట్టప్రకారం నిర్బంధములోనుంచబడికి వీరి తరఫున నారీమెనుగారు జామీనొసగవలెనని వాదించిరి. ఇదివరకు జామీనొసగినపుడు తీవ్రమగు నుపన్యాస మొసగెనని పబ్లిక్ ప్రాసిక్యూటరు తెలిపెను. ప్రధాన రాజధాని మేజిస్ట్రేటుగారు జామీనునిరాకరించిరి (అ. ప్రె.)

భారత సర్వసేనాధిపతి

సర్ కాసెల్సు స్థానే బ్రిటిష్ సైనికుని నియామకము

(ప్రత్యేక విలేఖరి)

సిమ్లా, మే 9:—

భారత సర్వసేనాధిపతి యగు సర్ రాబర్టు కాసెల్సుగారి ఉద్యోగకాలము నవంబరు 30 వ తారీఖులో సంతమందును. తిరిగి ఆయన సర్వసేనాధిపతిగా నియమింపబడడు. కాసెల్సుగారి స్థానే బ్రిటిషు సైనికాధికారి యొకడు సర్వసేనాధిపతిగా నియమింప బడును. ఇందు విషయమై త్వరలో ప్రకటన గావింపబడనున్నది.

జర్మనులచే వెంటనే ఆక్రమింపబడగలదు. అందువల్ల అట్టిది జరుగకుండా నివారించుటకు నేడు యం బ్రిటిష్‌సేనలు అచటకు పంపబడెను బ్రిటిష్ సేనలు అయిస్లాండుయొక్క స్వాతంత్ర్యమును కాపాడుటకే అనటకు వచ్చినవనియు, జర్మను దాడినుండి అయిస్లాండును రక్షించుటకే వచ్చినవనియు అయిస్లాండు ప్రభుత్వానికి బ్రిటిషువారు అభయహస్తము నొసంగిరి. యుద్ధము పూర్తికాగానే అచటినుండి యీ సేనలు తొలగింపబడును. అయిస్లాండులోని ప్రభుత్వ పరిపాలనతో బ్రిటిషువా రెట్టి జోక్యమును కలుగజేసికొనరు అనియు, అయిస్లాండుతో ఇంగ్లండు వర్తకపు ఒడంబడికల నేర్పరచుకొనుటకు కూడ సిద్ధముగా నున్నదనియు అయిస్లాండు ప్రభుత్వానికి బ్రిటిష్ వారు తెలియజేసిరి. (రూటరు)

హాలెండు బెల్జియములపై జర్మనీ దండయాత్ర

ఇంగ్లాండు కోస్తాపై బ్రిటిషు విమానములు

జర్మను విమానం పడగొట్టబడెను

లండను, మే 9:—

స్కాట్లండు యీశాన్యకోస్తా వద్దకు జర్మను విమానములు వచ్చెను. ఒక జర్మను విమానము బ్రిటిష్ విమానములచే పడగొట్టబడెను. ఆ జర్మను విమానం సముద్రములో పడెను.

ఈస్కాట్లండు కోస్తావద్ద పడగొట్టబడిన 69.వ జర్మను విమానం ఇది ఆజర్మను విమానంలోని వారందరును మరణించిరి. మరణించిన జర్మను వైమానికులలో ఒకని మృతశరీరమును ఒక మోటారు బోటులో ఎక్కించి ఒడ్డుకు తెచ్చిరి.

నేటి యుదయం మరొక జర్మను విమానం స్కాట్లండు యీశాన్యతీరమున పడగొట్టబడెనని వైమానికశాఖవారు ప్రకటించుచున్నారు.

రెండు బ్రిటిష్ జలాంతర్గాములు కన్పించుట లేదు

లండను, మే 9:—

"స్టెర్లెటు" అను బ్రిటిష్ జలాంతర్గామి ఏమైనదో తెలియలేదు. ఇంతవరకు మరలి రాలేదు. అది నాశనమైయుండునని యూహింపబడుచున్నది. దానిలోని 6 గురు ఆఫీసర్లును 35 మంది నావికులును ఏమైనారో కన్పించలేదు. "టార్పను" అను మరొక బ్రిటిష్ జలాంతర్గామి కూడా యిదే రీతిగా కన్పించుటలేదు. ఇది కూడా నాశనమైయుండగలదు. దీనిలోని 5 గురు ఆఫీసర్లును 48 మంది నావికులును కన్పించుటలేదు. (రూటరు)

పశ్చిమరంగం

జర్మనులు అన్ని వైపులను తరిమివేయబడిరి

ప్యారిసు, మే 9:—

మోసెల్లీకు తూర్పు ప్రాంతమునను జర్మను సేనలు తరిమి వేయబడెను. జర్మనులు అన్నివైపులను తరిమి వేయబడిరి. పగటిపూట వోన్లేకు పడమరగాను విస్పెంబర్గుప్రాంతమునను ఉభయ పక్షములవారును ఫిరంగులను కాల్చిరి. (రూటరు)

రూజువెల్టు శాంతి సందేశం పంపలేదు

మనులోనికి పంపలేదట

న్యూయార్కు, మే 9:—

యుద్ధశాంతి సమాధానకర పద్ధతులను సూచించుచు మన్సులోనికి సందేశమును తాను పంపలేదని, నేడు అమెరికా ప్రెసిడెంటగు రూజువెల్టుగారు చెప్పిరని వారి అనుమతిని అమెరికా ప్రభుత్వం తెలియజేసెనని న్యూయార్కు టైమ్సు పత్రిక వ్రాసెను. (రూటరు)

హాలండు ప్రభుత్వం జర్మనీతో బేరమాడుటలేదు

హాలండు స్వరక్షణార్థం సంసిద్ధమగుచున్నది

ఆంస్టర్డం, మే 9:—

హాలండుకు జర్మనీ కొన్ని షరతులను విధించినదనియు వాటి విషయమై జర్మనీతో బేరమాడుటకై హాలండు రాయబారులు జర్మనీకి పంపబడిరనియు ఒక వదంతి వ్యాపించెను. ఈ వదంతి అసత్యమనియు, హాలండు తన స్వదేశ సంరక్షణార్థమై సర్వసంసిద్ధమగుచున్నదనియు హాలండు ప్రభుత్వమువారు తెలియజేసిరి. (రూటరు)

రష్యా ఇటలీలతో వ్యాపారసంబంధము

కామన్సుసభలో ప్రశ్నలు

(బి. ఓ. డబ్ల్యు)

లండను, మే 9:—

ఇవాళ సాయంత్రం కామన్సుసభలో బ్రిటనుకు రష్యాకు, బ్రిటనుకు ఇటలీకిగల వ్యాపార సంబంధముల గురించి ప్రశ్నలు వేయబడినవి. వాటికి విదేశాంగసహాయమంత్రి ఆర్. ఏ. బట్లరుగారు సమాధానమిస్తూ, సోవియటు ప్రభుత్వమునుండి ఏప్రేలు 29 తమకొక ఉత్తరము వచ్చినది. దానినిగూర్చి మరికొంత భోగట్టా కావలెనని సోవియటు ప్రభుత్వమును బ్రిటిషు ప్రభుత్వము కోరారు. అదవస్తే సోవియటు ప్రభుత్వము ఒప్పుకొన్న కొన్ని బాధ్యతలవల్ల బ్రిటిషు ప్రభుత్వము అనుకొన్న విధముగ వ్యాపారబడంబడికను ఆ ప్రభుత్వము చేసుకొనవీలవుతుందో లేదో నిర్ణయించవచ్చును, అని చెప్పిరి.

బ్రిటిషు ఇటాలియను ప్రభుత్వప్రతినిధులు ఇంకా మాట్లాడుకొనుచున్నారు. అందువల్ల మంచి ఫలితాలు కలుగవచ్చునని బ్రిటిషు ప్రభుత్వమువారు ఆశిస్తున్నారని మరొక జవాబుతో బట్లరుగారు తెలిపిరి.

బాల్టికులో రష్యాబలపరచుకొనుచుండుట

స్వీడను ఫిన్లండులతో పరస్పర సహాయ ఒడంబడిక

న్యూయార్కు, మే 9:—

ఇదివరలో ఎస్తోనియాతోను, లట్వియాతోను, లిథువేనియాతోను రష్యా ప్రభుత్వం వ్రాసికొనియుండి నటువంటి మైత్రీపత్రముల వంటి పత్రములనే స్వీడెనుతోను ఫిన్లండుతోను కూడ వ్రాసికొనుటకు సిద్ధముగా నున్నానని రష్యా ప్రభుత్వం సూచించెను. ఫిన్లండుకున్న స్వీడెనుకున్న సమష్టిగా సంబంధించిన ఆలండు దీవులను నవికలవు ఈ ఆలండుదీవులను రష్యాకు వశమొగ్గిన చ్చినయెడల, ఫిన్లండులో రష్యా గెల్చినటువంటి కరీలియను పడగణాలను తిరిగి ఫిన్లండు ప్రభుత్వానికి యిచ్చివేసెదనని రష్యా సూచించెను. ఆలండు దీవులను రష్యాకు వశమొనర్చుటకు స్వీడెను కూడా సమ్మతింపగలదు. జర్మను అధికారప్రాబల్యం క్రింద ఉండుట శ్రేయస్కరమా రష్యన్ ప్రాబల్యంక్రింద ఉండుట శ్రేయస్కరమా అని ఆలోచించుకొన్నయెడల, స్వీడెనులో రష్యా ప్రాబల్యమే ఉండుట మంచిదని తోచుచున్నది. ఆలండు దీవులను రష్యా కిచ్చిన యెడల అచట నావికాశ్రయములను రష్యా ఏర్పరచుకొనును.

అని క్రిస్టీయను సైన్సు మానిటారు అను పత్రికయొక్క స్వీడెను విలేఖరి వ్రాయుచున్నాడు. (రూటరు)

రష్యాతో యుగోస్లావియా సంప్రతింపు

సైనికరాయబారవర్గమురష్యాకుపోవును

బుఖారెస్టు, మే 9:—

యుగోస్లావియానుండి సైనికాధికారవర్గపు రాయబారవర్గ మొకటి రష్యాకు పోవుచున్నది ఈరాయబారవర్గమునకు మార్షిమావిసిన్ అను యుగోస్లావియా సైనికాధికారి నాయకత్వం వహించును.

ఈరాయబారవర్గము రష్యాలోని యా లోని బుఖారెస్టు నగరముమీదుగా పోవునదేవిషయము బుఖారెస్టులోని రష్యనురాయబారికి తెలియదు. అచటి యుగోస్లావియారాయబారికికూడ ఇంకా తెలియచేయబడలేదు. (రూటరు)

మిత్రమండలికి యీజిప్టు సహాయం

తమ ఎగుమతులను శత్రురాజ్యాలకు లభింప జేయకుండుట

లండను, మే 9:—

జర్మను చుట్టుప్రక్కలనున్న తటస్థ రాజ్యాలకు ఈజిప్టు తన పత్తిని ఎగుమతిచేయకుండుటవల్లను ఎగుమతిని తగ్గించుటవల్లను మిత్రమండలికి యీజిప్టు కొంతసహాయమును చేయుచున్నది అని ఆంగ్లోయీజిప్టు వాణిజ్యమండలి యొక్క విందు సందర్భమున సర్ ఆండ్రూడాంకనుగారు చెప్పిరి. (రూటరు)

అమెరికా ప్రభుత్వం ఇక వెండి కొనదు

శాసనము ఆమోదింపబడెను

వాషింగటను, మే 9:—

అమెరికా ప్రభుత్వం విదేశ వెండిని 7 సం॥ వరకు కొనును. నిల్వచేయబడలేదని 1934 సం॥లో అమెరికా పార్లమెంటు శాసించెను. ఈ వెండి కొనుబడిని ఇక ఆపివేయవలెనని నేటి రాత్రి అమెరికా పార్లమెంటులోని సెనెటుసభ తీర్మానించెను. (రూటరు)

స్వీడనులో పెట్రోలు కంట్రోలు

స్టాకుహోం, మే 9:—

మేనెల 14 తేది నుండియు అత్యావశ్యకరంగా పెట్రోలు కావలసిన వారికి మాత్రమే స్వీడెనులో పెట్రోలుసప్లయి చేయబడునని స్వీడెను ప్రభుత్వం ప్రకటించెను. (రూటర్)

రాజుగారి ప్రకటన

19 సం॥ 37 సం॥ మధ్యవయస్సువారు పటాలంలో చేరవలెను

లండను, మే 9:—

ఇంగ్లండులో 9-5-40 తేదివాటికి 19 సం॥ వయస్సువచ్చినవారును 37 సం॥వయస్సు దాటనివారును అను పురుషులందరును సైన్యములో చేరి పనియాయుటకు రావలసిదిగా కోరబడగలరు అని రాజుగారు నేడు ఇంగ్లాండులో ప్రకటనచేసిరి. ఈ ప్రకటనలోని వయఃప్రమాణమునుబట్టి 25 లక్షలమంది చేరగలరు. (రూటరు)

సంగ్రామజ్వాలలు మరికొన్ని రాజ్యములకు వ్యాపించుట

బెల్జియం హాలండు లక్జెంబర్గు రాజ్యములపై జర్మనిసేనల దండయాత్ర

తాటస్థ్యసంరక్షణోద్దేశమే ఈ దాడులకు కారణ మని జర్మని ప్రభుత్వపు ప్రకటన

బ్రిటను ఫ్రాన్సుల సహాయమును బెల్జియం కోరుట

బ్రూసెల్సు ఆంట్వర్పుపై జర్మనివైమానికులు బాంబులు వేయుట

జర్మనిసేనలు హాలండు ప్రవేశించుట

లండను, మే 10:—

జర్మనిసేనలు హాలండుపై దాడి జెడపిన వనియు, వెల్ నదిమీదుగ రబ్బరుబావలలోను పారాచూటీలద్వారాను హేగ్ నగరమునకు 12 మైళ్లదూరమున వాల్ హేవను ప్రాంతమున జర్మనిసేలు హాలండు ప్రవేశించినవని న్యూయార్కునుండి రేడియోవార్త ప్రకటింపబడినది.

బ్రిటను ఫ్రాన్సుల అభయము

లండను, మే 10:—

జర్మనిదాడిని ప్రతిఘటింప సహాయపడవలయునని బెల్జియం, హాలెండు ప్రభుత్వములు బ్రిటను ఫ్రాన్సుప్రభుత్వములను కోరినవి. అన్నివిధముల సహాయపడుటట్లు బ్రిటిషుప్రభుత్వమువారు హాలండు బెల్జియములకు అభయమొసగినట్లు ఒక అధికారప్రకటన గానింపబడినది.

జర్మని సందేశము

బర్లిను, మే 10:—

హాలండు బెల్జియం ప్రభుత్వములకు జర్మనీప్రభుత్వమువారి క్రింది సందేశము నందజేసిరి:-

హాలండు బెల్జియం రాజ్యములమీదుగ జర్మనిని ఎదిరించుటకై బ్రిటను ఫ్రాన్సుప్రభుత్వములు అన్నివిధములకు సన్నాహములు గావించుకొనినవనియు, ఈ దండయాత్ర త్వరలోనే ప్రారంభింపబడునవనియు జర్మని ప్రభుత్వమువారికి తెలియవచ్చినది. ఇది రూఢిపరమాన మని నిరూపించుటకు తగిన ఆధారములు కూడ నున్నవి. ఈ కారణమువల్ల ఈ రెండురాజ్యముల తాటస్థ్యమును సంరక్షించుటకై నాజీసేనలను ఈ రెండు దేశములకు పంప జర్మనిప్రభుత్వమువారు ఉత్తరువుల నొసగిరి."

లక్జెంబరుకు జర్మని సందేశము

మిత్రమండలి సేనలదాడికి సరికాకుండునట్లు లక్జెంబర్గు ప్రవేశింప జర్మనీసేనలకు ఉత్తరువు లివ్వబడినట్లు జర్మని ప్రభుత్వమువారు లక్జెంబర్గు ప్రభుత్వమువారికి ఒక సందేశము పంపిరి.

హాలండుపై జర్మని సేనలదాడి

లండను, మే 10:—

నిన్నరాత్రి యంతయు విదేశ రాజ్యముల విమానములు హాలండు రాజ్యభాగములపై తిరుగుచుండెను. పరిస్థితులు విషమముగ పరిణమించుచున్నవని నిన్నరాత్రే అందరికి తోచినది. నేటి దినము ఉదయము 3 గంటలకు జర్మనిసేనలు సరిహద్దులు దాటినవని హాలండు సైనికాధికారులు ఒక ప్రకటన గావించిరి. సైనికులు, సైనికాధికారులు వెంటనే తమ స్థానములకు చేరవలయునని ఉత్తరువులు ప్రకటింపబడినవి.

జర్మని సేనల దాడిని ప్రతిఘటించుటకై హాలండు ప్రభుత్వమువారు పెక్కు ప్రదేశములందు సముద్రపునీటిని వదలిరనియు, హాలండు విమానాశ్రయముల నెదిరింప జర్మని వైమానికులు ప్రయత్నించుచున్నారనియు, జర్మని విమానములపై తుపాకులు ప్రేల్చబడుచున్నవనియు ఇప్పటికి 12 జర్మని విమానములు ధ్వంసమైనవనియు హాలండు అధికారులు ఒక ప్రకటన గావించిరి.

జర్మనుల మోసము

లండను, మే 10:—

హాలండు సైనికుల ఉడుపులను ధరించి జర్మని సైనికులు పారాచూటులలో హాలండు మధ్యమున దిగుచున్నారనియు, హాలండు ప్రజలు ఈవిధమున నేలనుదిగు జర్మనిసైనికుల నుద్దేశించి విషమై జాగరూకతతో నుండవలయుననియు హాల్వెర్సం రేడియోద్వారా ఒక ప్రకటన గావింపబడినది.

లయూన్సు విమానాశ్రయముపై బాంబులు

పారిస్, మే 10:—

నేటిదినము ఉదయము జర్మని సైనికులు లయూన్సు విమానాశ్రయముపై దాడివెడలి బాంబులను వేసిరని ఒకవార్త వచ్చినది.

హాలండురాణి ప్రకటన

న్యూయార్కు, మే 10:—

హాలెండురాణి విల్హెల్మినగారు ఈక్రింది ప్రకటన గావించినట్లు ఆంస్టరుడాంనుండి ఒకవార్త వచ్చినది:—

హాలండు జర్మనీలకు యుద్ధము ప్రారంభమైనది. ఐరోపాసంగ్రామము ప్రారంభమైనదిమొదలు సంపూర్ణమగు తటస్థవిధానము ననుసరించుచున్న ఈరాజ్యముపై హఠాత్తుగ జర్మనిసేనలు దండెత్తివచ్చినవి. ఈసమయమున హాలండుప్రభుత్వమువారు తమ విధ్యుక్తధర్మమును నెరవేర్చెదరు.

బెల్జియంపై జర్మనుల దాడి

బ్రూసెల్సు, మే 10:—

బెల్జియం సరిహద్దులవద్ద జర్మనిసేనలు జతపరుపబడినవనియు, త్వరలోనే ఈసేనలు సరిహద్దులుదాటి బెల్జియం ప్రవేశించునని తెలియవచ్చుటచే బెల్జియం మంత్రివర్గము నిన్న అర్ధరాత్రివేళ సమావేశమైనది. ఉదయమువరకు సమావేశము జరుగుచునే యుండెను. విమానములనుండి పారాచూట్ల ద్వారా జర్మనిసేనలు బెల్జియం రాజ్యభాగములలో దించబడినవని వార్తలు వచ్చినవి.

బ్రూసెల్సుపై బాంబులు

బ్రూసెల్సు ప్రాంత్యమున వైమానికదాడి హెచ్చరిక గానింపబడెను. నేలమీదనుండి బెల్జియం సైనికులు విమానములపై తుపాకులను కాల్చిరి. జర్మని వైమానికులు బ్రూసెల్సుపై దాడి జర్మనివిమానములలో ఒకవిమానము ధ్వంసము చేయబడినదని ఒకవార్త వచ్చినది.

ఆంట్వర్పుపై బాంబులు

పారిసు, మే 10:—

57 జర్మని విమానములు ఆంట్వర్పు నగరముపై దాడివెడలి బాంబులు వేసినవనియు సైనికశాఖ వైద్యశాల ధ్వంసమైనదనియు వార్తవచ్చినది.

హాలండు రాజ్యభాగముల సంరక్షణ

వాషింగటను, మే 10:—

అధ్యక్షుడు రూజ్‌వాల్టుగారు నిన్నరాత్రిరెండు పర్యాయములు బెల్జియం రాయబారితో సంభాషణలు జరిపిరి. హాలండుపై జర్మనిసేనలు దాడిజరపుటచే పసిఫికు సముద్రమునందున్న హాలండు రాజ్యభాగముల సంరక్షణ సమస్య ప్రాముఖ్యమునకు వచ్చినది. ఇతర అమెరికా రాజ్యములప్రభుత్వములతో సంప్రదించి రూజ్‌వాల్టుగారు తమ చర్య తీసికొనెదరని తెలియచున్నది.

బ్రిటిషు మంత్రివర్గ సమావేశం

లండను, మే 10:—

మంత్రివర్గ సమావేశము నేడు 35 నిముషములు జరిగెంది. తరువాత మంత్రులు తమ స్వస్థానములకు వెడలిరి.

హాలండు, బెల్జియములలో జరిగిన చర్యలననుసరించి దేశంలో సివిలు డిఫెన్సు, విమాన దాడి రక్షణ సర్వీసులన్నియు ఏమరక యుండవలెని మంత్రివర్గమువారు ప్రకటించిరి.

బెల్జియం రాయబారియు, హాలెండు రాయబారియు నేడుదయం హోలిఫాక్సు ప్రభువును మాచిరి. (రూటరు)

హాలండు - బెల్జియములకు జర్మను సవాలు

బర్లిను, మే 10:—

హాలండుప్రభుత్వానికి బెల్జియంప్రభుత్వానికి జర్మనీ యీక్రిందివిధంగా సందేశమును పంపెను. బ్రిటిష్‌వారియొక్కయు ఫ్రెంచివారియొక్కయు యుద్ధతంత్రమును జర్మనీ చాలదినములనుండి గమనించుచునేయున్నది. ఫ్రాన్సు ఇంగ్లాండులు ఇతర రాజ్యాలలోనికి యుద్ధమును వ్యాపింపజేసి అట్టి యితర రాజ్యాలలోని సైనికులను తమ సైనికులుగా చేర్చుకొని తమపక్షం పోరాడుటకు కిరాయి సైన్యములనుగా ఉపయోగించుకొనెదరు. ఇటీవల నార్వేను బ్రిటిష్‌వారు ఆక్రమించి అక్కడ తాము స్థావరమును ఏర్పరచుకొని జర్మనీని యెదిరించి పోరాడవలెనని ప్రయత్నించేసిరి కాని జర్మనుల ప్రతిక్రియలవల్ల వారి ఆటలు సాగలేదు. ఈవిషయమును ప్రత్యక్ష లిఖితసాక్ష్యాధారముల ద్వారా లోకానికి జర్మని చెల్లడించినది.

నార్వేలో ఫ్రాన్సు ఇంగ్లాండుల ఎత్తులు సాగకపోవుటవల్ల ఇతరదిక్కుల వారు యుద్ధతంత్రమును సాగింప సమకట్టిరి. నార్వేలోని బ్రిటిషు సేనలు అచటినుండి తొలగింపబడుచుండగానే బ్రిటిషు ప్రధానమంత్రి ఇట్లు చెప్పెను:— బ్రిటిష్ ఫ్రెంచి నౌకాదళమును మధ్యధరాసముద్రమువద్దకు పంపవలసియున్నదనియు అలెగ్జాండ్రియాకు ఈ వరకే కొన్ని యుద్ధనౌకలు పంపబడెననియు నెప్పెను.

బ్రిటిష్ వారికిని ఫ్రెంచివారికిని మధ్యధరాసముద్రమే ప్రస్తుతము ప్రధానవిషయమని ప్రచారము చేయబడుచున్నది.

నార్వేలో పరాజయము పొందినందుకు యిరువొకసారుగా బ్రిటిష్‌వారు చెప్పుకొనుచున్నారు. తమ ప్రతిష్ఠ కాపాడుకొనుట కికి యొక సమాధానం గా చెప్పుకొనుచున్నారు. మధ్యధరాసముద్రంలో ప్రమాదపరిస్థితులు సంభవింపనున్నవనియు బాల్కను రాజ్యాలలో జర్మనీ ఇక యుద్ధం సాగించుననియు బ్రిటిషు వారొత్తిడి కలిగించుచున్నారు. బ్రిటిషు వారును ఫ్రెంచివారును తమ యుద్ధమును ఎటువైపు సాగించుచున్నారో నిజము తెలియకుండా కప్పిపుచ్చుటకై భ్రాంతి జనకంగా మధ్యధరాసముద్రము వైపు తమ నౌకాదళమును మరల్చిరి. కాని బ్రిటిషువారును, ఫ్రెంచివారును, జర్మనీపై హాలండు మీదుగా బెల్జియం మీదుగా దండెత్తవలెనని సంకల్పించియున్నారు జర్మనీ కిన్ని ఫ్రాన్సు ఇంగ్లండుల కున్ను మధ్య యుద్ధం జరిగేటప్పుడు హాలండు బెల్జియములు నిజంగా తటస్థంగా ఉండిన యెడల, హాలండు బెల్జియముల తాటస్థ్యమునకు భంగము కలుగకుండా జర్మనీ గౌరవింపగలదు కాని హాలండున్ను బెల్జియమున్ను నిజంగా తటస్థంగా లేవు. జర్మనీకి ప్రతికూలంగాఉన్న దేశాలకే హాలండు బెల్జియములు అనుకూలంగా ఉంటున్నవి. యుద్ధం ఆరంభమైన నాటినుండియు హాలండులోను బెల్జియంలోను గల వార్తాపత్రికలు మిత్రమండలి రాజ్యాలలోని పత్రికలకంటె ఎక్కువ తీవ్రంగా జర్మనులచర్యలను ఖండించుచుండెను.

ఈవిషయమై జర్మను ప్రభుత్వం అనేక పర్యాయములు తమ రాయబారుల ద్వారా హాలండు బెల్జియం ప్రభుత్వాలను హెచ్చరించి యుండినను హాలండు బెల్జియముల తత్వం మారలేదు.

రిబ్బెను ట్రాపుగారి అభిప్రాయ ప్రకటన

బర్లిను, మే 10:—

జర్మను విదేశాంగమంత్రియగు రిబ్బెన్‌ట్రాపుగారు నేటిఉదయం విదేశీయ పత్రికలలో ప్రచురింపబడుటకై యీ క్రింద రీతిగా తమ అభిప్రాయమును తెలియచేసిరి.

దేశద్రోహమునకు శిక్ష

బ్రిటనులో క్రొత్త శాసనప్రవేశము

(రూటరు)

లండను, మే 9:—

ఇవాళ కామన్సుసభలో, దేశద్రోహమును విచారణచేసి శిక్షించుటకు మరికొన్ని ఏర్పాట్లు చేయు ఒక "బిలు" బిల్లును దేశీయమంత్రి ప్రవేశపెట్టగా, తొలిపఠనము జరిగినది. "అయిదవకాలం" చర్యలనుసరించి వ్యవహరించుటకు ఇప్పుడున్న చట్టములలోని అధికారములు గాక మరికొన్ని అధికారములను ఉద్యోగుల కిచ్చుట అవసరమని సర్ జాన్ అండర్సను (దేశీయమంత్రి)గారు చెప్పిరి. ఇందుకుగాను సవరింపబడిన రక్షణ రెగ్యులేషనులు చేయబడినవి. శత్రువిదేశీయులు, దుష్చింతగలవారల గురించి, దేశముపై దండయాత్ర జరిగిన ప్రతిఘటించు శక్తిని తగ్గించుటకు జరుగగల యత్నముల గురించి వ్యవహరించుటకు అధికారుల చేతులు బలపరచడానికిగాను చట్టములలో నాలుగు సవరణలు చేయుటకు ప్రభుత్వమువారు నిశ్చయించారు. యుద్ధమువల్ల డిపోర్టు చేయబడిన శత్రేతర విదేశీయులను ఇంటరన్ చేయుటకు అధికారం తీసుకొనబడినది. గూఢచార, విధ్వంసక కార్యములు తీవ్రమైనవిగానున్నప్పుడు మరణశిక్ష విధించవలసినదని ఇవాళ ప్రవేశపెట్టబడిన బిల్లులో ఏర్పాటు చేయబడినది. యుద్ధమును జయప్రదముగా సాగించడానికి ప్రజలకు గల దీక్షను తగ్గించడానికి జరిగే ప్రచారము నరికట్టుటకు గూడ రెగ్యులేషనులు పనిచేయగలవు. యుద్ధము సాగించుటకు అడ్డులను పురిగొల్పగల విషయములను ఒకటే వరసగా ప్రచురించుటలో సంబంధముగలవారు 7 సంవత్సరముల కఠినశిక్షకు గాని, 500 పౌనుల జుల్మానాకుగాని, రెండింటికి గాని పాత్రులవుతారు. ఈ రెగ్యులేషనుల వతిక్రమించు పత్రికలను అచ్చుగొట్టు ముద్రణాలయమును ఇకమీద వినియోగించగూడదని. హైకోర్టుకు దరఖాస్తు పెండింగులోనుండగానే, ఉత్తరువుచేయు నధికారమును దేశీయమంత్రికిచ్చుచూ ఒక క్రొత్తరెగ్యులేషను చేయబడినది.

జర్మనీని ఓడగొట్టుటకు అనుకూలావకాశము

సూప్రీంవార్ కౌన్సిలులో నార్వేకు ప్రాతినిధ్యము

నార్వే విదేశాంగమంత్రి ప్రకటన

పారిస్, మే 9:—

నేటిదినము నార్వే విదేశాంగమంత్రి ప్రొఫసర్ కోహాటుగారు పత్రికా ప్రతినిధులతో ముచ్చటించుచు ఈ క్రింది ప్రకటన గావించిరి:-

ఇంతవరకు నాజీలు జర్మని సరిహద్దులయందే యుండుటచే వారిని ఓడగొట్టుటకు వీలులేకపోయినది. ఇప్పుడు జర్మని సేనలు జర్మని సరిహద్దులను దాటివచ్చుటచే వాటిని ఓడగొట్టుటకు అనుకూలావకాశము లభించినది. నార్వేరాజు హాకనుగారు కుటుంబముతోను మంత్రులతోను నార్వేయందే యున్నాడు. విదేశములందలి నార్వే ప్రతినిధులు ప్రభుత్వముతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుచునేయున్నారు. తుదివరకు యుద్ధము సాగింప నార్వే రాజుగారు దృఢ సంకల్పము గావించుకొని యున్నారు.

మిత్రమండలి సూప్రీం వార్ కౌన్సిలులో నార్వేకు ప్రాతినిధ్య మివ్వబడినదనియు ఇకమీద జరుగు సమావేశములకు నార్వే సైనికాధికారులు హాజరై చర్చలయందు పాల్గొనెదరని కోహాటుగారు తెలిపిరి.

బెల్జియం గవర్నమెంటుతోను హాలండు గవర్నమెంటుతోను బ్రిటిష్‌గవర్నమెంటు చెప్పినదేమనగా బ్రిటిష్‌సేనలు హాలండులోనికి బెల్జియంలోనికి పంపబడుటకు సిద్ధంగాఉన్నవి. బ్రిటిష్‌వారు యీ రీతిగా తెలియచేసినది జర్మను ప్రభుత్వానికి నిన్న తెలిసినది. ఫ్రాన్సు ఇంగ్లాండులు ఇంతవరకును తమ నిజసంకల్పమును వెలిబుచ్చక కప్పిపుచ్చి ప్రవర్తించుచుండెను. ఇప్పుడు తెరమరుగు లేకుండా ప్రవర్తించుచున్నవి. నార్వేలో ఇంగ్లీషువారు ఓడిపోయినతోడనే హాలండు బెల్జియం విషయంగా జర్మనీపై దండెత్తవలెనని యోచించుచుండిరి. కాని భ్రాంతి పుట్టించుటకై మధ్యధరాసముద్రంలో హడావుడి చేయసాగిరి. అందువల్ల ఫ్రాన్సు ఇంగ్లాండుల ఆక్రమదండయాత్రలనుండి హాలండు బెల్జియమును కాపాడి వాటి తాటస్థ్యమునకు భంగము కలుగకుండా రక్షించుటకు జర్మనీ నిశ్చయించుకొన్నది. ఫ్రాన్సు ఇంగ్లాండులకు ఏవిధంగా తెలియజెప్పితే అర్థమవుతుందో ఆవిధంగానే జర్మను సైన్యమిప్పుడు తెలియజెప్పగలదు.

(రూటరు)

అమ్మకము

ప్రదర్శకులారా!

టాకీ పరికరములకు ప్రసిద్ధిచెందిన వ్యాపారస్థులు ప్రస్తుకము అమ్మకానికి గాని, కిరాయికి గాని చాల తక్కువ ధరలకు క్రింది పరికరములను సమర్పిస్తున్నారు.

వాడిన టాకీ పరికరములు

RCA PG 29 పోర్టబుల్, సింగిల్కేస్ పోర్టబుల్, RCA PG 30 (థియేటర్ మోడల్), ఇంజన్లు, డైనమోలు, గాలరీలు, బుకింగ్ ఆఫీసులు, కాబిన్ మొదలైన వానితో సహా.

నిరంతర శోభాయమానము లైన తెలుగు, తమిళ, హిందీ, ఉర్దూ చిత్రములు కూడా యివ్వబడును.

వివరములకు వ్రాయండి :—

చమేరియా టాకీ డిస్ట్రిబ్యూటరు

మదరాసు - రాజమండ్రి.

ప్రతిచోటనూ దొరకుతుంది.

మూడు సైజులలో కొరకును.

అమ్మ నాకు

గ్లాక్సో ఇచ్చేటంత వరకు నే నిట్లాగే రోదన చేస్తాను

గ్లాక్సో

స్థానికవార్తలు

నేటి ఎండవేడిమి

అత్యధికోష్ణము	95.5 డిగ్రీలు.
అల్పోష్ణము	83.8 డిగ్రీలు.

పి. నాగమ్మపాఠశాల

పై పాఠశాల వార్షికోత్సవము బహుమతుల ప్రదానము మే 11 వ తేది సాయం 5 గం. సెంటు జేవియరు విద్యాలయం స్కూలుహాలులో జరుగును. మదరాసు దక్షిణ డివిజను స్కూళ్ల ఇన్‌స్పెక్టరు సులామ్ దస్తగీరు సాహెబుగారు అధ్యక్షతి వహించి బహుమతులు పంచిపెట్టుటకు దయతో అంగీకరించియున్నారు.

స్వామి భాన్‌మహారాజ్ గారు

కలకత్తా, మే 9:—

స్వామి బి. హెచ్. భాన్‌మహారాజ్ గారు 11-5-40 తేదీని కలకత్తానుండి అమెరికాకు పయనమగుచున్నారు. హిందూమతసందేశము అమెరికాదేశమునకు వారు దెలుపుటకు పోవుచున్నారు.

రాకపోకలు

మదరాసు, మే 10:-

10 రోజులు సెలవు గైకొన్నమదరాసుపోలీసు కమిషనరు యల్. బి. గ్యాసన్ గారు నిన్న రాత్రి ఉదకమండలమునకు వెళ్లిరి. పోలీసు డిప్యుటీ కమిషనరు రా॥ బహ॥ టి. జి. సంజీవపిళ్లగారు తన పనితోపాటు కమిషనరు పని కూడా చూచుకొందురు.

బ్రిటిష్ డాగ్ యిండ్రు గారు కోలారు నుండి నేడు దయమున చెన్నపురికివచ్చిరి. వారు సాయంత్రము ఉదకమండలమునకు వెళ్లెదరు.

శ్రీ యస్. ఏ. వెంకట్రామన్ బి. సి యస్. గారు సహకారసంఘముల రిజిస్ట్రారు నిన్నరాత్రి ఉదకమండలమునకు వెళ్లిరి.

కృష్ణాపురం వద్ద విమానమునకు ప్రమాదం

విమానము కొంత విరిగెను

ఎవరూ గాయపడలేదు

జమ్మలమడుగు, మే 10:—

సి. యస్. పెరారా అను వైమానికునిచే నడుపబడిన మదరాసు విమానక్లబ్బుకు చెందిన యొక లెపార్డ్‌మాత్ విమానము గరి మంగళవారము నాడు కడపజిల్లాయందలి కృష్ణాపురం విమానాశ్రమమున దిగే సమయమున ప్రమాదమునకు గురి అయ్యెను. విమానమున శ్రీ జే. హెచ్. సత్యనాథన్, శ్రీ జి. సుబ్రహ్మణ్యం గార్లు ప్రయాణముచేయుచుండిరి. ఎవరికీ గాయములు తగులలేదు. విమానముయొక్క క్రిందిభాగమునకు దెబ్బతగిలెను. కుడిచక్రముయొక్క బ్రేకు వంగిపోయినది. (స్వ. వి.)

కార్మిక నాయకుని అరెస్టు

ఢాక్కా, మే 7:—

నారాయణగంజ్ నేత కార్మిక యూనియనుకు సంబంధించిన కార్మిక నాయకులు, ఇరవదకు జెటిన్యాగా నిర్బంధముగానున్న వారును, అను చేసాలచంద్రనాథ్ గారిని దేశరక్షణక్రింద అరెస్టుచేసిరి. అనుమతి పొందకుండ కాంగ్రెసు వర్కర్ల సహాయము జరుపుటే వీరిపేరను.

నాజీసేనలు నార్వే వదలిపోవునా?

ప్రపంచరాజ్యముల సదభిప్రాయము సంపాదించుటకై హిట్లరుయత్నము

నార్వికుప్రాంత్యమున యుద్ధపరిస్థితులు

లండను, మే 9:—

జర్మనీసేనలను నార్వేనుండి ఉపసంహరించు విషయమై హిట్లరు ఆలోచించుచున్నవని బర్లిను నుండివచ్చిన వార్తలకల్లు తోచుచున్నది. ఈ సమయమున జర్మనీసేనలు నార్వేనువదలివచ్చిన, జర్మని ఉద్దేశముల విషయమై ప్రపంచరాజ్యములలో సదభిప్రాయము హ్యాపించవచ్చునని బర్లినులో కొంతమంది నాజీప్రముఖులు అభిప్రాయపడుచున్నారు. నార్వేయుద్ధము మగిసినచో నార్వేను పంపబడిన జర్మనిసేనలను ఆయుధసామగ్రిని ఇరంగములకు పంపుటకు వీలగును. కాని నార్వేలో తాము స్వాధీనపరచుకొనిన వైమానికస్థావరములను నాజీలు తమంతటతామే వదలుట అసంభవమని తోచుచున్నది. నార్వేప్రభుత్వముతో ఒక ఒడంబడిక గావించుకొని నార్వేలో కొన్ని ముఖ్యస్థలములను తమ స్వాధీనమునందుంచుకొని జర్మనులు నార్వేను వదలివచ్చుటకు ప్రయత్నించుచున్నారని తెలియుచున్నది. నేటి దినము జర్మనిఅధికారులు గావించిన ప్రకటన నార్వేసైనికుల ప్రశంసతో నిండియున్నవి. బ్రిటిషు ఫ్రాన్సు నార్వే సేనలను విభేదము కలుగజేయవలయునను ఉద్దేశముతో జర్మనులు ఇట్టి ప్రచారము సలుపుచున్నారు.

నార్వికును జర్మనులు ఖాళీచేయుదురా?

ఆంస్టరుడాం, మే 9:-

నార్వికు ప్రాంత్యమును పూర్తిగ మిత్రమండలికి వదలి వేయువిషయమై జర్మని సైనికాధికారులు ఆలోచించుచున్నారని హండల్స్‌బాడు పత్రిక బర్లిను విలేఖరి ఆ పత్రికకు నొక వార్త పంపెను. నార్వికులో బ్రిటిషుయుద్ధనౌకలు లేవన్న నార్వికు ఆక్రమణము యుద్ధకార్యమునకు అంత ముఖ్యమైనది కాదని జర్మనిసైనికాధికారులు అభిప్రాయము తెలుపుచున్నట్లు ఈవిలేఖరి తన వార్తయందు సూచించెను.

నార్వే సైనికుల విడుదల చేయవలెనని హిట్లరు ఉత్తరువు

బర్లిను, మే 9:—

నార్వేయుద్ధములో ఖయిదీలుగ పట్టువడిన నార్వేసైనికులను విడుదలచేయవలయునని హిట్లరు నార్వేలోని జర్మనినేనాని జెనరలు పాల్కెనుహార్స్టుగారికి ఉత్తరువులు పంపిరని జర్మని న్యూస్ ఏజెన్సి ఒకవార్త ప్రకటించినది. నార్వే ప్రధాన సేనకు చేరిన సైనికులు మాత్రము నార్వే ప్రభుత్వము జర్మని షరతులను అంగీకరించువరకు ఖైదీలుగనే యుండెదరు.

నార్వికు ప్రాంతమున యుద్ధ పరిస్థితులు

స్టాకుహోం, మే 9:—

ఉత్తర నార్వేకు జర్మనిసేనలు విమానములపై చేర్చబడుచున్నవని డాన్ బ్లాడెటు పత్రిక ఒకవార్త ప్రకటించినది. నార్వికుకు ఈశాన్యముగ 25 మైళ్ల దూరమున నున్న కౌర్డు ప్రాంతమునకు జర్మనిసేనలు చేర్చబడుచున్నవి. ఈ ప్రాంతము నుండి నార్వికునందలి మిత్రమండలి సేనలను వెనుకవైపు నుండి ఎదిరింపవలయునని జర్మని సైనికాధికారుల ఉద్దేశమైనట్లు ఊహింపబడుచున్నది. జర్మని వైమానికులు మిత్రమండలి సైనిక కేంద్రములపై దాడిపెడలి బాంబులను వేయుచున్నారనియు నార్వికునుండి స్వీడనుకుపోవు రైలుమార్గము జర్మనులవశమునందున్నదనియు ఈపత్రిక ప్రకటించుచున్నది.

మిత్రమండలి సేనలు ఉత్తరనార్వేనుచేర్చబడుచున్నవనియు, ఈసేనల ఒత్తిడిని జర్మని సేనలు ప్రతిఘటింప జాలకున్నవనియు, మరను అధికముగ పురి గూడుచున్నందున ఈరంగమున యుద్ధకార్యమునకు అవరోధ మేర్పడుచున్నదను అభిప్రాయమును ప్రాన్సు సైనికశాఖాధికారులు తెలుపుచున్నారు.

జర్మని నావలకు నష్టము

లండను, మే 9:—

బ్రిటిషువారికి శాఖాధికారులు ఈ క్రింది ప్రకటన గావించిరి.

బాల్టిక సముద్రప్రాంతమున చరకలలో నుండిన జర్మని నావలను బ్రిటిషు సబ్‌మరైనులు ఎదిరించుచునే యున్నవి. 10 జర్మని నావలను బ్రిటను సబ్‌మరైనుల టార్పెడోలకు గురియైనవి. మొత్తమునుబట్టి 7 జర్మని నావలు మునిగిపోయినవి.

ఆంధ్రకాంగ్రెసు వాలంటీరు కేప్టెనుల శిక్షణము కాము

మద్రాసు, మే 8:—

డా॥ బి. పట్టాభిసీతారామయ్యగారు నిన్న సాయంకాలము ఆంధ్ర కాంగ్రెసు వాలంటీర్లకు కాంగ్రెసు చరిత్ర - సత్యాగ్రహిగర్మముగూర్చి ఉపన్యసించిరి. ప్రభుత్వమునకు విన్నపములు పెట్టుకొను వమకటి కాంగ్రెసువాగులకర్థము యిప్పుడు మార్చి మహాత్ముని నాయకత్వమున సత్యాగ్రహవిధానము అవలంబింపబడుచున్నదనియు, సత్యాగ్రహమును వాలంటీర్లు పరిగ్రహించలేనియు నుడివిరి. ముస్లిములకోరకు ఇండియా విభజనము అర్థదాయక మగునని పై అభిప్రాయమును నిరసించిరి.

ఫార్వర్డ్‌బ్లాకు నాయకుని అరెస్టు

కాశీ, మే 7:—

కాశీ ఫార్వర్డ్‌బ్లాకు మొదటి డిప్టీమేయరు లాల్ బహాదుర్ సింగుగారికి, కార్యదర్శియగు రాజనీతిక సూచీగారికి ఒకవీధిదాటికి శిక్షవిధించిరి వీరిద్దరిచేత ఉపన్యాసములు రాజద్రోహపూరితములని నిర్ణయింపబడెను. (ఆ. ప్రె)

మాలా, మే 9:—

మాల్దాజిల్లా ఫార్వర్డ్‌బ్లాకు కార్యదర్శి సుధీరుడాగారు ఒకకేసునాయకుడు వందరూపాయల జరిమానా చెల్లించవలెను లేదా 6 నెలల కఠినశిక్ష అనుభవింపవలెను అని మేజిస్ట్రేటు దేశరక్షణ చట్టమునుపరించి తీర్పుచెప్పెను. అనుమతిలేకుండ మీటింగుజరుపుట వీరికేరము

టర్కీ-భూకంపసహాయనిధి

కటకం, మే 9:—

టర్కీ భూకంపం సహాయనిధికి ధనమును సమకూర్చుటానికి ఉత్కళంలో యేర్పరచబడిన సంఘం కార్యదర్శి రెండవవాయిదాగా 400 రూపాయలు ఉత్కళం గవర్నరుకు పంపాడు. (అ. ప్రె.)

దివ్యమైన ద్వితీయ వారము

బ్రాడ్వే టాకీసులో

కాంచనమాల, గగ్గయ్య

నటించిన

కుబేరావారి

"మహిరావణ"

"MAHI RAVANA"

(తెలుగు చిత్రం)

1940-వ సం॥ మే 11-వ తేదీ శనివారము నుండి

రోజు 3 ఆటలు

ఎం. ఎస్. ఎం. రైల్వే.

తిరుపతిలో శ్రీ గోవిందరాజస్వామివారి ఉత్సవము

1940-వ సం॥ మేనెల 14-వ తారీఖు నుండి 22-వ తారీఖు వఱకు

1940-వ సం॥ మేనెల 13-వ తారీఖునుండి 22-వ తారీఖువరకు ఈ క్రింద పేర్కొనబడిన స్టేషనుల నుండి తిరుపతి స్టేషనుకు చౌక 3-వ తరగతి రిటరన్ టిక్కెట్లు క్రింద చూపబడిన చార్జీల చొప్పున జారీ చేయబడును.

ఈ టిక్కెట్లు కొనువారు తిరుగు ప్రయాణమును టిక్కెట్లు కొన్న దినము రాత్రి 12 గంటలలోపల మూడు రోజులలో ముగించవలయును.

స్టేషనునుండి	3-వ తరగతి చౌక రిటరన్ చార్జీలు. (యాంత్రిక పన్ను, సప్లిమెంటరి చార్జీసహా.) పెద్దవారికి రూ.	అ.	పై.	పిల్లలకు రూ.	అ.	పై.	స్టేషనునుండి	3-వ తరగతి చౌక రిటరన్ చార్జీలు. (యాంత్రిక పన్ను, సప్లిమెంటరి చార్జీసహా.) పెద్దవారికి రూ.	అ.	పై.	పిల్లలకు రూ.	అ.	పై.	వివరము
మదరాసు స్టేషనులు	2	9	0	1	5	0	కోదూరు	0	15	0	0	8	0	ఈ టిక్కెట్లు గల వారు ప్రయాణీకులను కొనిపోవు అన్ని బండ్లయందును ప్రయాణము చేయవచ్చును.
అరక్కోణం	1	6	0	0	11	6	రాజంపేట	1	9	0	0	13	0	
తిరుత్తణి	1	3	0	0	10	0	చిత్తూరు	1	4	0	0	10	6	
నగరి	0	14	0	0	7	6	పాకాల	0	12	0	0	6	6	
పుత్తూరు	0	10	3	0	5	9	చంద్రగిరి	0	3	3	0	1	9	
తడుకు	0	8	6	0	4	9	కాళహస్తి	0	10	9	0	6	0	
పూడి	0	6	6	0	3	9	వెంకటగిరి	1	0	0	0	8	6	

ప్రపంచమందంతటను, చాలవరకు ప్రతి ఒక ఫిల్ము స్టూడియోలోను నటకులు తమ చర్మపు అందమును కాపాడుకొనుటకు లక్స్ టాయిలెట్ సోపును వాడుచున్నారనుట ప్రసిద్ధమైన విషయము.

లక్స్ టాయ్లెట్ సబ్బు

LTS. 23-178—TL LEVER BROTHERS (INDIA) LIMITED

కావలెను

కలకత్తా ఈస్టుఇండియా ఫిలిము స్టూడియోలలో తయారు కానున్న తెలుగు చిత్రమునకు మంచి ఆరోగ్యముగల నటీనటులును, సంభాషణలు, పాటలు వ్రాయు రచయితయును కావలెను.

ఫోటోలతో సహా సవివర చిరునామాను వ్రాయండి:—

చమేరియా టాకీ డిస్ట్రిబ్యూటర్సు, 20, వేపేరి హైరోడ్డు, మద్రాసు.

వేసవికాలపు పాదబాధలకు

ప్రతిరాత్రి జాంబక్ రుద్దండి

వేసంగి మీ పాదములకు చాల శ్రమ కల్పించును. ఉబ్బట, నొప్పులుండుట సంభవించును. ప్రతిరాత్రి జాంబక్‌తో మర్దించి మీ పాదములను బాధారహితంగా చేసుకొనండి జాంబక్‌లో గల శుద్ధిచేసిన చూలికల తైలము చర్మములోనికి ఇంకి నొప్పిని, మంటను నివారించును. కాలి పగుళ్లు వెంటనే తగ్గిపోవును. వెల ఒక రూపాయి లేక రూ 2-4-0. అందరి మందుల వ్యాపారస్థుల వద్ద దొరకును. ఏజంట్లు:

మెస్సర్సు దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.

జాంబక్ తైలము ఎప్పుడూ వాడండి.

ZAM-BUK

జంతువులకొవ్వు కలవనిది.

లండను మార్కెట్టు

(రూ. స్వి. కేబిల్)

లండన్, మే 9.—

స్టాక్ ఎక్స్ఛేంజిలో కొఫ్యూలెల బాగా యుండి గిరాకి యుండెను. ఇతరవాటాల వెల కూడా బాగాయుండెను. గిల్టు ఎడ్జీలకు గిరాకి కలిగెను. వాల్‌స్ట్రీటు వ్యాపారము స్థిరముగా ప్రారంభమయ్యెను.

విదేశధరలు

(యూటరు ప్రత్యేకసర్వీసు)

లండను వెండి బంగారు

	లండను, మే 9 కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	20-7/8	21/-
వాయిదా	20-13/16	20-15/16
కొన్నబార్ బంగారు పా.	8-9-0	8 9-0

లండను స్టాక్ మారకము

	లండను, మే 9 కడపటిధర	నేటిధర
యూపాయిపత్రములు 3½%	పా 69½	69½
కాన్సోల్సు 2½%	పా 76⅛	76¼
కన్వర్షనులోను 3½% 1961	102/-	102⅛
యుద్ధపత్రములు 3½ 1952	పా 100¼	101¼
ఫండింగులోన్ 4% 1960/90	112⅝	112⅝
విక్టరీ బాండ్లు 4%	పా 111¼	111¼
వార్డర్లుబ్యాంకి వి ఎ.అండ్ సి.	9-1/2	9-1/2
కుస్టరన్ బ్యాంకు	పా 5-1/4	5-1/4
హాంగ్ కాంగ్ స్యాంగేబ్యాంకు	పా 92/-	92/-
నేషనల్ బ్యాంకుఆఫ్ ఇండియా	పా 82¼	82/-

లండను మారకము

లండను, మే 9 తేదీ	కడపటిధర	నేటిధర
లండను- న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
	టు -4.03½	టు -4.03½
లండను - ప్యారిసుకు	176-1/2	176-1/2
	టు -176¾	టు -176¾
,, బెర్లినుకు	—	—
,, మాడ్రిడ్	38 50	38 50
,, మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
,, అమ్స్టర్‌డమ్	7.58/7.58	7.58/7.58
,, బ్రుస్సెల్సుకు	28.85/24.00	28.95/24 10
,, మిలాన్	65.50	65.50
,, జరకార్తు	17.85/17.95	17.85/17.95
,, బొంబాయి (కొ)	1/6-31/32	1/6-31/32
,, బొంబాయి (వి)	1/6 1/32	1/6-1/32

వేరుసెనగ

(రూటరు) లండను, మే 9

కోరమాండెల్ తీరపు వేరుసెనగ టన్ను 1-కి	కడపటిధర	నేటిధర
పా.	17-10-0	17-10-0
	Quoted	Quoted
మే	17-10-0	17-10-0
	Quoted	Quoted
జూన్	17-10-0	17-10-0
	Quoted	Quoted

న్యూయార్కు-దూది

న్యూయార్కు, మే 9	కడపటిధర	నేటిధర
మే	10.55	10.64
జూలై ,,	10.23	10.29
గుళ్ళరకము హోనకు	10.67	10.73
అక్టోబరు (క్రొత్తకంట్రాక్టు)	9.83	9.92

(రూటరు నామకము)

అవిసెనూనె

లండను, మే 9	కడపటిధర	నేటిధర
పోర్టుతీసినది లండన్-హాండ్రెడ్ వైటు		
అరికనూనె	47/6	47/6

లండన్ ధాన్యాదులు

(రూటరు) లండను, మే 9

టన్ను,	కడపటి	నేటిధర
బోరియా		
రవసీడుట	17 2-6	17-2-6
	Quoted	Quoted
మే-జూన్		
ఆముదపుగింజలు బొంబాయి టన్ను		
పా॥	21-15-0	21-15-0
	Quoted	Quoted
మే-జూన్		
వ్రత్తిగింజలు		
తూర్పుపల్లనివి	8-10-0	8 10 0
	Quoted	Quoted
మే-జూన్		

లివర్పూలుదూది

లివర్పూలు, మే 9.—

లివర్పూలుదూది ప్రారంభధర

జూలై	7.93
అక్టోబరు	7.82

(రూటరు)

కలకత్తా షేర్ మార్కెటు

(ఆసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, మే 9:—

నార మరల వెలలు మందముగా నుండి జేరము అతికొద్దిగా జరిగెను. బొగ్గులు (తేయాకులు కూడా మందముగా నుండెను. స్వెక్యులేటివు యిష్యూలజెల సాధారణముగా నుండెను. గవర్నమెంటు సెక్యూరిటీలు స్థిరముగా నుండెను.

బొంబయి షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మే 9.—

స్టాక్ ఎక్స్ఛేంజిలో వాటాలకు గిరాకి తక్కువగానుండి ధరలు మందముగా నుండెను. ప్రత్తి తక్కువధరతో నుండినందువల్ల యితరవాటాల వెలలుకూడా పడిపోయెను. గవర్నమెంటు పేపరు నిలుకడతో నుండెను.

మారకము

తంతిద్వారా (లండను)	పి 1/6-31/32
డిమాండు డ్రాఫ్టులు	పి 1/6-31/32
న్యూయార్కు టి. టి.	1/6-7/32
నిలుకడ	332½

ఎన్నటికప్పుడు పోజరు బిడ్డీ ½%.

బంగారు వెండి ధరలు

(ఆసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మే 9.—

వెండి 100 తులములకు తయారు	60-2 0
మొదటి వాయిదా (డ్యూటితో)	60 4-0
రెండవ వాయిదా ,,	60-7-0
టంకశాల బంగారు తయారు తు 1-కి	42 9-0
మొదటి వాయిదా (డ్యూటీతో)	42-10-9
రెండవ వాయిదా ,,	42-12-0
పసరము 1-కి	27-10-8

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, మే 9

బొంబాయి ప్రత్తిమార్కెటు ధర నిలకడగా ఉండెను. ముగింపుధర లీ క్రింది విధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
జోచ్ ఏప్రిల్-మే	(1940)	248 8-0
,, జూలై-ఆగస్టు		254 8 0
,, న్యూ ఏప్రిల్-మే	(1941)	265-4-0
ఉమ్రా మే	,,	229-8-0
,, జూలై	,,	232-2-0
,, డిసం-జనవరి	,,	237-2-0
బెంగాల్ మే	,,	193-4-0
,, జూలై	,,	193-4-0
,, డిసం-జనవరి	,,	193 0-0
జోచ్ (ఏప్రిల్-మే) అత్యధికధర		257.8-0
,, అత్యల్ప ధర		252-12-0

బొంబాయిపంటలు

బొంబాయి, మే 9:—

గోధుమలు	(సెప్టెం)	రూ. 4 1-9
అవిసెగింజలు	(సెప్టెం)	7 11 6
వేరుసెనగలు	(మే)	39 11 0

(అ. ప్రె)

కొలంబో రబ్బరు

కొలంబో, మే 9:—

నేటి మధ్యా. 2-15 గం. రబ్బరు వెల యీ విధముగా నుండెను.

చాప 18 క్రేప్ 57½ సెంట్లు.

నిన్నటిముగింపు ధర

చాప 56½ క్రేప్ 56¾ సెంట్లు.

సింహళపు పంటలు

కొబ్బర రూ. 33/50

కొబ్బరనూనె. రూ. 22) 00 (నామకము)

(అ. ప్రె)

వేరుసెనగలు

చెన్నపురి, మే 10 —

కోరమాండెల్ మెషీన్ పప్పు (ఫెంచి ఆఫీసు లిమిట్టు క్రొత్తది మెషీన్ 35-12-0 36-2-0 గ్రామకొనుగోలు

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) పొందుచ్చేది అందు కడలూరు కడప, పాండ్రటూరు రది 73 0-0 78-8-0

ఎక్సుపూరు రది రు. 78-0-0 78-8-0

కొంకాయనూనె కాండి కొచ్చిరకము 500 పౌనులం గలది వెల

కొలంబో 71-0 0

పువ్వులనూనె (89½ పౌనులు తూకం గల డబ్బా వరంగల్ రకము) 7-8-0

అవిసెనూనె (బిల్ డిలివరీ) ఎక్సు పెల్లెట్ ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 98-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, మే 10.

చక్కెర (2 హండ్రెడ్ వైట్ బస్తా 1-కి)

ట్యూరిన్ "యస్" షుగర్ బస్తా 82-12 9

జావా రది 36-8-9

స్వదేశీ క్రష్టల్ కుంచదార 13 0-9 33-8-9

మాండేయా ఇండియన్ షుగర్

పైందు బ్రిటిష్ చక్కెర

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, మే 10.—

పసరము 1-కి (టోకుధర)	27 11-0
పసరము 1-కి (చిల్లరధర)	27 11 3
మింటుబార్ గోల్డుతులము 1-కి (రది)	42 7 0
,, ,, (వా)	42 9 6
గోల్డుమోహరు తులము 1-కి	42 0 0
సీసపు వెండి తులము 100-కి (రది)	60-14-0
వెండి ,, (వాయిదా)	60 0-0
వెండి తులము 1-కి	0 10 0

ఆంధ్ర విశ్వవిద్యాలయము

పరీక్షాఫలితములు

గత మార్చి ఏప్రిలుమాసములలో జరిగిన ఆంధ్రవిశ్వవిద్యాలయ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారి రిజిష్టరునందు లీక్రింద ప్రకటింపబడెను.

బి. ఇ. డి. డిగ్రీ పరీక్షలు

రెండవ తరగతి:-2 8 21 30 32 69 82 113.

మూడవ తరగతి:-1 3 4 5 6 7 9 10 11 12 13 14 15 16 17 18 19 20 22 23 24 25 26 27 28 29 31 33 34 35 36 37 38 39 40 42 43 45 46 47 48 49 50 51 52 53 57 58 59 60 61 62 64 66 67 71 72 73 74 75 76 77 79 80 81 84 86 87 88 89 91 93 94 95 96 97 98 99 100 101 102 103 104 105 106 107 108 109 110 111 112 114 115 116

ప్రాతపార్టులో మాత్రమే ఉత్తీర్ణులైనవారు. 63 65 68 78.

ప్రాక్టికలులో మాత్రమే ఉత్తీర్ణులైనవారు 44 70 90 92.

బి. కాం. (ఆనర్సు) పరీక్షాఫలితములు

1 వ పార్టు

115 115 117 118 119 120 121 122.

2 వ పార్టు

రెండవ తరగతి:—136.

మూడవ తరగతి:—126 134 135.

బి. కాం. పాస్ డిగ్రీ ఒసగబడినవారు. 137 మాత్రమే.

పార్టు 2-(ఎ) లో మాత్రమే ఉత్తీర్ణులైనవారు. 127 128 130 132.

బి. కాం. డిగ్రీపరీక్షలు

1 వ పార్టు

73 74 77 79 81 83 84 85 87 91 92 93 94 95 96 97 98 99 100 101 102 105 109 111 114.

1 వ పార్టు (ఎ) లో మాత్రం ప్యాసైనవారు. 4 5 82.

1. బి. పార్టు (హిందీ) మాత్రం ప్యాసైనవారు. 6, 75, 76, 78, 86, 88, 89, 103, 104, 106, 107, 108, 112, 116, 117, 118, 119, 120.

నెం. 80, 113, గ్ల ఫలితములు దరిమిలాను ప్రకటింపబడును.

2 వ పార్టు

రెండవతరగతి:-15 22 26 39.

మూడవతరగతి:-3 8 9 11 14 16 18 24 25 27 28 31 32 33 35 50 54.

2 (ఎ) పార్టులో ప్యాసైనవారు 37 38 57 60 62 63 69.

2 (బి) పార్టులో పాసైనవారు 5 10 21 30 34 41 44 46 47 48 52 58 71 72.

ప్రాచ్యవిద్యా పరీక్షల ఫలితము

విద్యాప్రవీణ-ప్రిలిమినరీ

31 32 33 56 57 58 59 60 61 62 72 141 144 145.

ప్రిలిమినరీ-ఫైనలుకూడా

రెండవతరగతి:-148 మాత్రమే.

మూడవతరగతి:-149 మాత్రమే.

ఫైనలు పరీక్షలు

మొదటితరగతి:-67 150 157.

రెండవతరగతి:-35 36 37 68 151 153 155 156 159.

మూడవతరగతి:-34 65 66 70 73 74 82 152 154 158.

భాషా ప్రవీణ

ప్రావేశిక పరీక్షలు

12 14 20 21 22 23 25 26 27 28 51 112 115 116 118 120 122 123 124 128 129 131 132 133 135 136 138 139

నెం. 17 18 19 55 140 ల ఫలితములు దరిమిలాను ప్రకటింపబడును.

ప్రిలిమినరీ

1 38 39 40 43 44 83 84 86 87 88 89 95 160 161 162 163 164 165 166 167 168 170.

సంస్కృతములో మాత్రమే ప్యాసైనవారు 41 42 91 92 93 169.

ఆధునిక భారతీయభాషలలో నుత్తీర్ణులైనవారు 85 96 171.

నెం. 75 76 90 ల ఫలితములు దరిమిలాను ప్రకటింపబడును.

ప్రిలిమినరీ ఫైనలు

మూడవతరగతి:-45 మాత్రమే.

నెం. 4 రు ఫలితము దరిమిలాను ప్రకటింపబడును.

ఫైనలు పరీక్షలు

మొదటితరగతి:-79 మాత్రమే.

రెండవతరగతి:-280 మాత్రమే.

మూడవతరగతి:-6 7 47 48 50 77 78 99 174 176 178 179 181.

సంస్కృతములో ప్యాసైనవారు 10 80 81 100 102 103 173 187.

ఆధునిక భారతభాషలలో నుత్తీర్ణులైనవారు 101 177 182 183 185.

ఓరియంటలు లెర్నింగులో

ప్రొఫిషియన్సీ సర్టిఫికేటు

రెండవతరగతి: 190 మాత్రమే.

మూడవతరగతి:-11 188. మాత్రమే.

భారతశాసనసభ

సెప్టెంబరులో రద్దుచేయబడుననుట

(మా ప్రత్యేక విలేఖరి)

సిమ్లా, మే 9:—

ఇండియా ప్రభుత్వమువారు విచారింపవలసిన ముఖ్యవిషయము లేమియులేకపోవుటచే గాబోలు మామూలుగా ప్రతిబుధవారము జరుగు రాజప్రతినిధి కార్యవర్గసభ నిన్న జరుగలేదు. ఐనను, కేంద్రభారత శాసనసభాజీవితము విషయమై రాజప్రతినిధి త్వరలోనే నిర్ణయము గావింపగలడు. శాసనసభను రద్దుచేయవలెనని చెప్పువారికిని, రద్దుచేయరాదని చెప్పువారికిని బలీయమగు కారణములు కలవు. యుద్ధము జరుగుటచే అధికారులకు పని విశేషముగా హెచ్చినది. యుద్ధసమస్య ఎన్నికలలో ప్రధానవిషయముగా చేయబడు నవకాశముగూడ కలదు. పాకిస్థానసమస్యపై లీగువారు ఎన్నికలకు నిలుచునవకాశము కలదు. ఎన్నికలు జరుపరాదనుటకు పైనచెప్పబడినవి కారణములు. ఎన్నికలు వెంటనే జరుపవలెనువారు ఈ క్రింది కారణములు చెప్పుచున్నారు కేంద్రశాసనసభ ఎన్నకొనబడి 6 సంవత్సరములైనది ప్రజాభిప్రాయము నది ప్రకటించుబలేదు. ఇదివరకు కాంగ్రెసు పార్టీవారు సభలోనున్నప్పుడు సభ కొంతవరకు ప్రజాప్రతినిధుల యభిప్రాయమును ప్రకటించెడిది. కాని కాంగ్రెసుపార్టీవారు లేదివచ్చిన తరువాత అది ప్రజాప్రతినిధిసభ యని చెప్పుటకు బొస్తుగా వీలులేదు. బహుశః, కాంగ్రెసువారు ఎన్నికలలో పోటీచేయవచ్చును. ఈ కారణముచే ఎన్నికలు పూర్తియగువరకు శాసనోల్లంఘనము ఆగవలసివచ్చును. ఎన్నికలవలన రాజకీయ ప్రచారకులకు పనియేర్పడును కేంద్రశాసనసభలో ప్రభుత్వ ప్రతిపక్షవర్గములవారు చేయుచున్న పనివిషయమై వోటర్లు తమ యభిప్రాయము నెరుంగుటకుగూడ వీలుండును. ఎన్నికలు జరుపరాదనువారు, జరుపవలెననువారు తమ తమ కారణములను వీకమవు చెట్టుచున్నారు. జులైలోగాక, సెప్టెంబరులో ఢిల్లీలో కొద్ది కాలము భారత శాసనసభ జరిగినతరువాత శాసనసభ రద్దుచేయబడునని సూచనలవలన తెలియుచున్నది. రాబోవు వారము నిర్ణయము గావింపబడవచ్చును.

రోజాపుష్ప లేహ్యము

మధురమయినది. మలబద్ధమును ఖండించుటలో అమోఘమైనది. అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి, మొదలగు వాటిని హరించి కాలవిశేషనమును చక్కగా కలిగించును. 15 తులా డబ్బీరు 0-10-0 వి. పి. ఛార్జి ప్రత్యేకము.

(4) పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం - పెరిదేపి - నెల్లూరుజిల్లా.



పారడైజ్ గాస్ లాంతర్లు

అత్యద్భుతమైన వెల్తురు నొసంగు 200-500 సి. పి. లాంతర్లు. సులభముగా వెలిగింపవచ్చును. నిరపాయకరమైనది. మితవ్యయముతో కూడినది. భారతదేశమున తయారైనది. మీ అభిమానమునకు తగినది.

ఖరీదు రు 16—8—0

మాన్యుఫాక్చరర్లు:—**NAIDSN & CO.,**
20, Secondline Beach, Madras.
P. O. Box 259, Madras. Telephone : 4029
అంతటా ఏజంట్లు కావలెను.

రూ. 460 కోట్లకు పైబడిన
ఆస్తులుగల సంస్థతో
మీకును
శ్రేయస్కరమైన భవిష్యత్తు !

నిలకడైన రాబడి
పురోగమనము గల నడత
విద్యావంతులై, మంచి సంబంధములు కల్గి శ్రమపడి పనిచేయువారు పనిలో నియమింపబడి అర్హమైన స్థానములను పొందగలరు.

Agents WANTED

క్రొత్తవారికి ఉచితముగా శిక్షణ యివ్వబడును

THE PRUDENTIAL ASSURANCE CO., LTD.

ప్రూడెన్షల్ ఎష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.,
(ఇంగ్లాండులో ఇన్ కార్పొరేటైనది)
ప్రిన్సిపల్ ఏజంట్లు:—
మెసర్సు గిలాండర్సు ఆర్‌బత్‌నాట్ అండ్ కో,
17, నార్తు బీచ్ రోడ్డు, మదరాసు.

PAK 23.

NACET
De Luxe
SLOTTED BLADES

నున్నగా క్షౌరముచేయుట కుపయోగపడు నని ప్రఖ్యాతి చెందిన నాసెట్ బ్లేడ్ సాంప్రదాయమును నిలబెట్టుటకై క్రొత్తరకము నాసెట్ డీలక్స్ బ్లేడు తయారు చేయబడినది. అయితే ఈ పర్యాయము కొన్ని మెరుగులుకలవు—క్రొత్త బ్లేడు నిడుపు రంధ్రములు కలిగినది. వాడి చూచినచో, కొంచెము యెక్కువ ఖరీదు అయినప్పటికి తగిన విలువ కలిగినదనియే నిరూపించగలరు. అది క్రొత్త రకము, ప్రాతరకము రేజర్లకు పట్టును.



NLM

ఆంధ్రపత్రిక

1940 సం॥ మే 10 తేది శుక్రవారము

బ్రిటిషు ప్రధాని రాజీనామా నిచ్చునా?

బ్రిటనుకు గాంధిమహాత్ముని సూచన

ఛేంబర్లేన్‌గారు రాజీనామా నిస్తారు

తర్వాతి బ్రిటిషు ప్రధాని ఎవరు?

ప్రతిపక్ష కార్మికుల నాయకులతో సంప్రదింపు

పార్లమెంటు మే 21 న తేదిన మళ్లీ సమావేశమగును

(రూటరు)

లండను, మే 9:—

నిన్న కామన్సుసభలో జరిగిన ఉపన్యాసాల నొందరచే ఇవాళ జరిగిన సంగతులబట్టి ఛాంబర్లేనుగారు ప్రధాని పదవినుండి వెళ్లిపోవడం నిశ్చయమనుచున్నదని రూటరు పార్లమెంటరీ విలేఖరి తెలుపుచున్నాడు.

తర్వాత ప్రధాని యెవరు?

హాలిఫాక్సుప్రభువు, చర్చిలు, లాయిడ్ జార్జి గార్లలో ఎవరో ఒకరు తర్వాతి ప్రధానిగా ఎంచబడుదురని ఇవాళ రాత్రి చాలా సేపు తర్వాతి అనుకొంటున్నారు. హాలిఫాక్సుప్రభువు గారు ప్రభువుల సభలో సభ్యుడుగా నుండుటవల్లను, ఇతర కారణములవల్లను చర్చిలుగారినే ప్రధానిగ కోరవచ్చునని అనుకొంటున్నారు. కార్మికపక్షము ప్రభుత్వములో చేరు సంగతి కార్మిక మహాసభలో నిర్ణయింపవలసిన విషయమైనా, కార్మికపక్షమువారు చర్చిలుగారి క్రింద పని చేస్తారని అనుకొంటున్నారు.

బ్రిటిషు బ్రాడ్‌కాస్టింగు కార్పొరేషను వ్యాఖ్యాత ఇవాళ మాట్లాడుతూ, ఛాంబర్లేనుగారి తర్వాత హాలిఫాక్సుప్రభువుగారు ప్రధాని కావచ్చుననే అభిప్రాయ మొకటి ఇంగ్లాండులో వ్యాపించియున్నదని తెలిపినాడు.

రాజకీయ పరిస్థితులు

రాజకీయ పరిస్థితులలో ఈనిమిషమున స్పష్టముగా ఈక్రింది సంగతులు కనపడుచున్నవని రూటరు లాబీ విలేఖరి తెలుపుచున్నాడు:—

మొదటిది, ప్రధాని పదవిలో ఉంటామని ఛాంబర్లేనుగారి ప్రస్తుత ఉద్దేశము.

రెండవది, ప్రతిపక్షము వారు పదిరినములు పార్లమెంటు వాయిదా అంగీకరించుట వచ్చే వారంలో కార్మిక పక్షమువారు తమ మహాసభ జరుపుతున్నారు. మంత్రివర్గములో మార్పుల గురించి సంప్రదించుటకు సభ వాయిదా అవకాశమిస్తున్నది.

మూడవది, కార్మిక ప్రతిపక్షముగానీ లాయిడ్ జార్జి గారుగానీ ఛాంబర్లేనుగారిక్రింద పదవులు నంగీకరింపరు.

నాలుగవది, పలుసుబడి "1922 కమిటీ" అనబడు పార్లమెంటులో అప్రధానస్థానముల నాక్రమించేవారి రాయబారమును ఇవాళసాయంత్రము డౌనింగువీధికి రమ్మని ఛాంబర్లేనుగారు ఆహ్వానించుట.

ప్రతిపక్ష నాయకులతో సంప్రదింపులు

ఇవాళ ఛాంబర్లేనుగారు తీరికలేక పనిచేస్తుండిరి. ఇవాళసాయంత్రము అప్రధానస్థానములాక్రమించు వలనుగు కన్సర్వేటివుసభ్యుల రాయబారులతో ఛాంబర్లేనుగారు మాట్లాడిరి. హాలిఫాక్సుప్రభువుగారు ఛాంబర్లేనుగారినిచూచి మాట్లాడిరి.

ఇవాళసాయంత్రం ప్రతిపక్ష కార్మికనాయక ఉపనాయకులయిన ఆట్లీ, గ్రీనువుడ్ గారలు ఛాంబర్లేనుగారితో 10, డౌనింగువీధి (ప్రధాని నివాసము) లో మాట్లాడిరి. తాము ప్రధానిగా నుంటూ ఉండగానే, పునర్నిర్మిత ప్రభుత్వములో వారు పనిచేస్తారా, అనిన్నీ, అది ఇష్టము లేకపోతే, కన్సర్వేటివు పక్షానికి చెందిన మరొక సభ్యుని నాయకత్వమున వారు పనిచేయడానికి ఒప్పుకొంటారా అని ఆట్లీ, గ్రీన్‌వుడ్ గార్లను ఛాంబర్లేనుగారు అడిగారట ఇప్పటి ప్రధానిక్రింద పనిచేయడం అసాధ్యమని వారు జవాబిచ్చినట్లు రూటరుకు తెలుస్తున్నది. ప్రతిపక్ష లిబరలుపార్టీవారి అభిప్రాయం కూడ ఇదే. మరొక నాయకత్వముక్రింద సర్వపక్ష ప్రభుత్వమువలె కార్మికపక్షము చేరేది లేనిది లేపు బోరన్‌మకులో జరుగు పార్టీ కార్యనిర్వాహకసభలో పైసలు నిర్ణయం జరుగుతుంది.

కార్మికనాయకులకు వేసిన ప్రశ్నలరూపం బట్టి, అన్ని పక్షములను తృప్తికరమగు జాతీయ ప్రభుత్వము ఏర్పడుటకు తద్వారా బలమునట్లయితే తాము రాజీనామా యివ్వడానికి ఛాంబర్లేనుగారు ఇష్టపడుతున్నారని స్పష్టమగుచున్నది.

ఆట్లీ, గ్రీన్‌వుడ్ గార్లు ప్రధానిగారితో 45 నిమిషములుండిరి. వారి సంభాషణప్పుడు హాలిఫాక్సుప్రభువు, చర్చిలుగార్లుకూడా ఉండిరి, ప్రధాని ఇవాళ రాజుగారిని చూడరు. ఇంతకంటె ఎక్కువ ఇవాళరాత్రి ఏమీ జరుగదు.

పార్లమెంటు సమావేశవాయిదా

లండను, మే 9:—

రెండుఘంటల సమావేశము జరిగిన తర్వాతి విట్సను సెలవులకుగాను కామన్సు సభ మే 21 వరకు వాయిదా వేయబడినది.

పార్లమెంటు పునస్సమావేశమైన తర్వాత అవసరమైతే యుద్ధ పరిస్థితులగురించి సామాన్య చర్చను ఏర్పాటు చేస్తానని ప్రధానిగారు చెప్పినారు.

మంచిదని ప్రభుత్వానికితోస్తే, సభను మే 21 కంటె ముందుగానే స్పీకరు సమావేశపరచవచ్చును.

దేశంలో పరిస్థితులన్నిల్లగాని, బయటి పరిస్థితులవల్ల గాని అవసరము కలిగితే సాధ్యమైనంత త్వరగా సభను తిరిగి పిలవవలసినదని స్పీచరుకు సలహాయిచ్చుటకు ప్రభుత్వం వారు వెనుదీయరని ప్రధానిగారు హామీయిచ్చిన తర్వాత మే 21 వరకు వాయిదా తీర్మానమునకు కామన్సు సభవారు అంగీకరించారు. సభ తిరిగి కూడినతర్వాత రహస్య సమావేశములో యుద్ధపు యొక్క ఆర్థికస్థితులపరించి చర్చను సంతోషంగా ఏర్పాటుచేస్తామని ప్రధానిగారు చెప్పారు.

సభ్యుల సూచనలు

విట్సను సెలవులకుగాను మే 21 వరకు పార్లమెంటు వాయిదా వేయవలెనని కొంతకాలము ముందు ఏర్పాటుచేయబడినది. కాని నిన్న రాత్రి జరిగిన చర్చబట్టి సభను ఒక వారమురోజులు ముందుగానే సమావేశపరచవలసినదని ఒక స్వతంత్రసభ్యుడు కోరెను. ప్రభుత్వయంత్రమంతా పునర్నిర్మించవలసి యున్నదంటూ, జాతీయపద్ధతిన ప్రభుత్వము ఏర్పాటు చేయబడునని ఆశిస్తు చెను. ఇంకా అనేకమంది ఉపన్యాసకులు అతిని అభిప్రాయమును బలపరచిరి.

మంచిదని ప్రభుత్వానికితోస్తే, మే 21 కంటె ముందుగానే సభను సమావేశపరచవచ్చునని ప్రధానిగారు చెప్పిరి.

కన్సర్వేటివు పక్షమువారైనా ప్రభుత్వానికి పక్షుడైన మరొక సభ్యుడు మాట్లాడుతూ, క్రొత్తనాయకత్వముక్రింద క్రొత్తప్రభుత్వము నిర్మించడం అవసరమగుట స్పష్టమైనది దానిని సాధ్యమైనంత త్వరగా ఏర్పరచవలెను, అని చెప్పెను. తమ నిశ్చితాభిప్రాయములను అనుమాన కారణములను స్పష్టముగా తెలపడానికి నిన్నటి చర్చ పనికివచ్చినదనెను.

పార్లమెంటును మే 14 న పునస్సమావేశపరచవలసినదనే సవరణను స్వతంత్రసభ్యుడు క్లెమెంటు డేవిస్ గారు ప్రతిపాదించారు. నిన్నటి వోటు పరిస్థితిని చాలా మార్చినది. ఇలాంటి క్లిష్టస్థితిలో 12 దినముల కాలము సభను వాయిదా వేయకూడదని అతడనెను. ప్రభుత్వయంత్రమునంతా పునర్నిర్మించవలసియున్నది. దానిని గురించి సాధ్యమైనంత త్వరగా ఆలోచించవలెను. దినదినానికి పరిస్థితి మరింత విషమమగుచున్నది. ఏ నిమిషమునైనా శత్రువు మరొక్కదెబ్బ తీయవచ్చును. గడియారం టిక్కుటిక్కుమనుచుండగనే, హాలెండుకు, బెల్జియముకు, అగ్నేయ యూర

(3-వ పేజి చూడుము)

అతనికి గాయము తగిలినదా?

త్వరగా "డెట్టాల్" వాడుము

చర్మముపై కొంచెము కోసికొనిపోయినను అపాయకరమే. విషరక్తముకూడ యేర్పడవచ్చును. గనుక వెంటనే జాగ్రత్త తీసికొనుట అవసరము—వెంటనే "డెట్టాల్" రాయుడు! డెట్టాల్ వలన బాధ కలుగదు. మీ పిల్లలకొరకు—యెల్లప్పుడు "డెట్టాల్"ను చెంత నుంచుకొనుడు.

'DETTOL'
TRADE MARK
THE MODERN ANTISEPTIC

అట్లాంటిస్ (ఈస్టు) లిమిటెడ్.
20/1 డెట్లారోడ్, కలకత్తా.
(ఇంగ్లండులో చేయబడినది.) 35

ప్రపంచాన్నంతా ప్రేమమయం చేయాలి అంటుంది మీరా.
దీనిని ప్రతిఘటించుతానంటాడు రాజగురు, ప్రాణాలు పోయినా సరే.
ఈ విభిన్నశక్తుల తీవ్ర సంఘర్షణా పరిణామం ఎలావుంటుందో చూడండి.



Producers:—
NAVYAKALA FILMS Ltd,
Revathi Sir Desikachari Road
Mylapore, Madras.

Distributors:—
Sree SITARAM PICTURES,
(Propr. T. NAGAPOTHA RAO)
Gandhi Nagar, Bezwada.

ప్రతిచోట ప్రశంసయే!

గుడ్విన్ వారి కడపటిచిత్రానికి అపూర్వమైన వసూళ్లు ఛేంకాగారి నిర్మాణము సి. పుల్లయ్యగారి దర్శకత్వము

★ a Real GOODWINNER!

నాల్గు ముఖ్యకేంద్రాలలో—అద్భుతమైన రెండవవారము
కర్నూలు, బళ్లారి, కాకినాడ, ఏలూరులో త్వరలో విడుదల కానున్నది.

డిస్ట్రిబ్యూటర్లు:—గుడ్విన్ పిక్చర్స్ కార్పొరేషను, బెజవాడ.
గుంటూరు, :: బెజవాడ.

రాజాశాండో యొక్క అద్భుత విజయము!
సహజనాట్యసంపదగల నటీనటబృందముతో వస్తున్నది.



వివరములకు:— శ్రీ జానకీ పిక్చర్సు, 19, కేతడ్రల్ రోడ్డు, వేరంపేట, మదరాసు.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras